చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
మంగళవారం
17.06.2025

సంపుటి : 15 సంచిక: 276
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్



## అవి నా జీవితంలో గడ్డు రోజులు..

భారత క్రికెట్‌లో పునరాగమనం అంత ఈజీ కాదు. ఫామ్, ఫిట్‌నెస్.. వయసు ఇవన్నీ అడ్డుపడుతాయి. కానీ, కరుణ్ నాయర్‌కు మళ్లీ ఒక ఛాన్స్ వచ్చింది. ఎనిమిదేళ్ల క్రితం టీమిండియా జెర్సీ వేసుకున్న నాయర్ ఇప్పుడు ఇంగ్లండ్ పర్యటనకు స్క్వాడ్‌కు ఎంపికయ్యాడు. టాపార్డర్‌లో చెలరేగి ఆడగల అతడికి తుది జట్టులో చోటు దక్కడం ఖాయం అనిపిస్తోంది. అయితే.. ఆటగాళ్ల జీవితంలో ఎత్తుపల్లాలు ఉండడం సహజమే. కానీ, తన జీవితంలో మాత్రం గడ్డు రోజులే ఎక్కువని వాపోతున్నాడీ చిచ్చరపిడుగు. రంజీ వీరుడిగా పేరొందిన నాయర్.. మూడేళ్ల క్రితం తన కెరియర్ ముగిసిపోయిందని అనుకున్నాడట. అంతేకాదు ప్రముఖ క్రికెటర్ ఒకరు.. 'ఇక నీ పనైపోయింది. వీడ్కోలు పలకడమే మంచిది' అని ఉచిత సలహా ఇచ్చాడని నాయర్ గుర్తు చేసుకున్నాడు.



## యోగా డే సందర్భంగా విశాఖలో మోదీ!

**చట్టం రామయంపేట్ :** ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 20న విశాఖపట్నం రానున్నారు. 20న రాత్రి విశాఖలో బస చేసి, జూన్ 21న ఉదయం ఆర్కే బీచ్ లో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ద్వారా విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని భావిస్తున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం



**చట్టం మెదక్ ప్రతినిధి :** రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా వ్యవసాయ అధికారి, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్రా హుల్ రాజ్ పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి హాజరయ్యారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదికలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్లు, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు.

> దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు

## రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నీ పూర్తి వసతులతో పని చేయాలి

### సీఎం రేవంత్‌రెడ్డి



**చట్టం, హైదరాబాద్:** రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 26 మెడికల్ కళాశాలల్లో సదుపాయాలపై ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసిన జాతీయ వైద్యమండలి.. ఈ నెల 18న దిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, డీఎంఈని ఆదేశించింది. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్‌గా హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన సీఎం.. కళాశాలల్లో క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ వేయాలని ఆదేశించారు. మూడేళ్లలో అన్ని వసతులు సమకూర్చాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు..కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలు ఇస్తే.. కేంద్ర మంత్రి నడ్డాను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు "నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉంది. ప్రతి నెలా మూడో వారంలో వైద్య, విద్య శాఖలపై సమీక్ష ఉండాలి" అని సీఎం దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రైతుభరోసా, ఇతర అంశాలపై చర్చించారు.



## హైదరాబాద్ మెట్రోకు అరుదైన అవార్డ్

**రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్ దక్కించుకున్న మెట్రో రైల్**

**చట్టం, సికింద్రాబాద్:** నగర ప్రజలకు సమర్ధవంతమైన రవాణాను అందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్‌కు రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్ లభించింది. భారతీయ రైలు మెట్రో మౌలిక సదుపాయాల రంగ వృద్ధికి దోహదపడిన సంస్థలను ప్రతిష్టాత్మక ఎకనమిక్ టైమ్స్ ఇన్‌ఫ్రా సంస్త రైల్ అవార్డులను అందజేస్తుంది. అందులో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలుకు రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో జూన్ 13న నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎకనమిక్ టైమ్స్ ఇన్‌ఫ్రా రైల్ షో -2025లో రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ అండ్ సీఈఓ కేవీబీ రెడ్డి పేర్కొన్నారు. భద్రత, సుస్థిరత, సాంకేతికత, డిజిటల్ ఆవిష్కరణలు, అర్బన్ కనెక్టివిటీలో అగ్రగాములుగా నిలుస్తూ, దేశీయంగా రైల్ ఆధారిత మొబిలిటీ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సంస్థలకు పురస్కారాలు అందజేశారని, ఈ అవార్డు మెట్రో రైల్ కు దక్కడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమనేది హైదరాబాద్ మెట్రో రైల్‌కు ఒక మైలురాయిలాంటిది. సురక్షితమైన, విశ్వసనీయమైన, ప్రపంచ స్థాయి అర్బన్ ట్రాన్సిట్ సొల్యూషన్స్‌ను అందించడంపై సంస్థకు గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రయాణికుల భద్రత, సమగ్ర రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు, సాంకేతిక ఆవిష్కరణలపై ప్రధానంగా దృష్టి పెట్టిన హైదరాబాద్ మెట్రో రైల్ దేశవ్యాప్తంగా అగ్రగామి మెట్రో సిస్టమ్‌లతో పోటీ పడి ఈ పురస్కారాన్ని దక్కించుకుందన్నారు.ఇది తాము సాధించిన విజయాలకు గుర్తింపు మాత్రమే కాదు. అర్బన్ మొబిలిటీ భవిష్యత్తును మరింతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాపై మరింతగా పెంచిందన్నారు.

## యువత తగిన ఉద్యోగం చేయాలనే స్కిల్ యునివర్సిటీ ఏర్పాటు : మంత్రి శ్రీధర్ బాబు



**చట్టం, కార్వాన్:** యువత తగిన ఉద్యోగం చేయాలనే లక్ష్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ లోని ఉస్మానియా పీజీ లా కాలేజీ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ , స్కిల్, లోన్ మేళా" ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథిగా కేంద్ర మంత్రి జయంతి చౌదరి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, రాజ్య సభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, హీరావతి అనిల్ కుమార్, గాలి వినోద్ కుమార్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

**7 గంటలు 60 ప్రశ్నలు.. ముగిసిన కేటీఆర్ ఏసీబీ విచారణ**

కేంద్ర మంత్రి జయంత్ చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ , స్కిల్, లోన్ మేళా" ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణను "స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్"గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి కేంద్ర సహకారం కావాలని మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని కోరారు.

**రైతులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధిలో కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అంతే కాకుండా యువత శిక్షణకు కొత్త కోర్సులు రూపొందిస్తున్నామని తెలిపారు. యువత వారి నైపుణ్యానికి తగిన ఉద్యోగం చేయాలనే లక్ష్యంతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు.

**'ఆనాడు ఆదిలాబాద్ జిల్లాలో ఆ కార్యక్రమం ప్రారంభించా':**

కేంద్రం నుండి రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి జయంతి చౌదరి హామీని ఇచ్చారు. యువత లో నైపుణ్యం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## జీహెచ్ఎంసీ ఎదుట బీజేపీ నిరసన

**చట్టం, సికింద్రాబాద్:** నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు నగర అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు సోమవారం జీహెచ్ఎంసీప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే ఆందోళనకు దిగిన కార్పొరేటర్లు కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు అడ్డుకోవడంతో ప్రధాన గేటు ముందు బైఠాయించిన నిరసనకు దిగారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పెద్దపెట్టు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు , మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నగరంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు . ఇందులో 30 శాతం స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదు. దీనిపై అధకారులను కోరినా ఏదో దాటవేసే దోరణి అవలంభిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు తాము కమిషనర్కు వినతి పత్రం అందిస్తామని, అందుకు అనుమతించాని కోరగా, అందుకు పోలీసులు నిరాకరించారు. వినతి పత్రం అందజేసేందుకు 15 మందిని మాత్రమే అనుమతిస్తాని చెప్పడంతో 15మంది బీజేపీ నాయకులు లోపలికి వెళ్లి కమిషనర్కు వినతి పత్రం అందజేశారు.




## ఖాజాగూడలో 27 ఎకరాల భూమి ఆక్రమణపై నలుగురు ఎమ్మెల్యేల పిల్

**చట్టం, హైదరాబాద్:** శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ నలుగురు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, మురళీనాయక్ పిల్ దాఖలు చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెంబర్ 119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని ఆక్రమించారన్నారు. సర్వే నెంబర్ మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని చెప్పారు. భూమి విలువ రూ.10 వేల కోట్లు ఉంటుందని తెలిపారు. రంగారెడ్డి కలెక్టర్ 2023లో నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లు నిర్మిస్తున్నారని.. ఒక్కో దాంట్లో 47 అంతస్తులు ఉన్నాయని వివరించారు. ఇవన్నీ ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. మరోవైపు ఓ ప్రేవేటు పాఠశాలకు 150 మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంటు ఏర్పాటు చేశారని చెప్పారు. దీంతో పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాది వివరించారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని చిక్కుడు ప్రభాకర్ కోర్టును కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం.. ప్రభుత్వం, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి, రంగారెడ్డి కలెక్టర్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైడ్రాకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.



## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహించాలి




- భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కల్యాణోత్సవం

**చట్టం, సికింద్రాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆషాడ మాస బోనాలలో బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం, రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ ,హైదరాబాద్ ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బల్కంపేట శ్రీ ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఎండోమెంట్ వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వివిధ విభాగాల అధికారులతో సమావేశం ఉత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా మంత్రి సమక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూలై 1న శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో జరిగే కళ్యాణం, రథోత్సవం తదితర కార్యక్రమాలపై అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి సూచించారు. గత సంవత్సరం ఎదురైన ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ ,చిన్నపిల్లలు ,మహిళలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం బారికేడ్లు , క్యూలైన్ లలో ఇబ్బందులు తలెత్తాయని ,సీసీ కెమెరాల తో నిరంతర భద్రత పర్యవేక్షణ చేయాలని ,విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ కేబుల్ లు వ్రేలాడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ కోసం అదనంగా ప్రత్యేక సిబ్బంది ,మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు, మెయిన్ రోడ్డు పై లైటింగ్ డెకరేట్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉచిత ప్యూరిఫైడ్ మంచినీటి సరఫరా ,అదనంగా వాటర్ ట్యాంకర్ల ఏర్పాటు, హెల్త్ క్యాంప్ లు, అంబులెన్స్ ల ఏర్పాటు చేయాలన్నారు.నిరంతర లైవ్ సరఫరా, పబ్లిక్ అనౌన్స్మెంట్ , స్క్రీన్ లు ఏర్పాటు చేయాలి,పోలీస్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని అమ్మవారి కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణం ,రథోత్సవం నాడు సమాచార శాఖ ,పోలీస్, రెవెన్యూ, జిహెచ్ఎంసి, దేవాదాయ శాఖ అధికారులు కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయాలని కోరారు. గత సంవత్సరం గుడి లోపల అభిషేకం జరుగుతుంటే భక్తులను ఆపడం వల్ల కొంత తోపులాట జరిగింది.. అలాంటి పరిస్థితి రావద్దు.. భక్తులను అనుమతివ్వాలి .డీజే సౌండ్ ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది.ఇబ్బందులు లేనంత వరకు సౌండ్ పెట్టుకొని ఆట పాట నృత్యం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్ఎల్ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్, అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, దేవాదాయ శాఖ కమీషనర్ వెంకట్ రావు,కార్పొరేటర్ సరళ,పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి, ఎండోమెంట్, ఎలక్ట్రిసిటీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# చిన్నారుల ఉజ్వాల భవిష్యత్ కు అంగన్వాడీలె పునాదులు




**చట్టం, కథలాపూర్ :** ప్రభుత్వ విప్ చిన్నారుల ఉజ్వాల భవిష్యత్ కు అంగన్వాడీలె పునాదులని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కథలపూర్ మండలం గంభీర్ పూర్, దులూరు, సిరికొండ గ్రామాల్లో 36 లక్షలతో నూతన అంగన్వాడీల భవన నిర్మాణం కోసం శంకుస్థాపన భూషణ్ రావు పేట గ్రామంలో 20 లక్షలతో పల్లె దవాఖానకు భూమి పూజ చేశారు..అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అమ్మ మాట,అంగన్వాడీ బాట పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు అక్షర అభ్యాసం నిర్వహించారు..వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు.. ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రజా ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిరన అన్నారు.. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేశారని పేర్కొన్నారు..రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు..రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను స్వంత బిడ్డల చూసుకుంటుందన్నారు. రాష్ట్రంలో విద్య సంవత్సరం మొదలు కాక ముందే రాష్ట్రంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం కూడా పాఠశాల ప్రారంభం రోజునే దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద రాష్ట్రంలోని పాఠశాలల్లో అనేక కోట్లతో మౌలిక వసతుల కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతీ ఎమ్మెల్యే కు ఇస్తున్న స్పెషల్ డెవలప్మెంట్ ఫౌండ్ లో పాఠశాలకు 15 శాతం ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న టీచర్లు బదిలీలు ప్రజా ప్రభుత్వంలో చేయడం జరిగిందన్నారు. వేసవి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం టీచర్లకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



**చట్టం,బోధన్ :** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ద్యాకం గల్లీలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ హిందూ ఆచారానుసారం మహిళలు రంగు రంగుల వస్త్రధారణలో బోనాలు మోసుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. డోలు, తాళాలు, కమ్మటలతో ఊరేగింపుగా బోనాల పర్వదినం ఘనంగా సాగింది. ప్రత్యేక పల్లకీతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ప్రాంత యువత, మహిళలు, పెద్దలు భక్తిశ్రద్ధలతో పాల్గొని భక్తి శోభను చాటారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆలయ అలంకరణ, దీపాల వెలుగు, పూల తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంఘ నేతలకు ప్రజలు అభినందనలు తెలిపారు.

## మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్డు హనుమాన్ దేవాలయం నుండి నంది చౌక్, గాంధీ రోడ్డు, వెంకటేశ్వర స్వామి దేవాలయం, గడి బురుజు, డైమండ్ హోటల్, కొత్త బస్టాండ్, కార్గిల్ చౌక్ మీదుగా నంది చౌక్ వరకు నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపులకు జరిగిన అన్యాన్ని నిరసిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చెదలు సత్యనారాయణతో పాటు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణు గోపాల్, మున్నూరు కాపు వివిధ సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామపంచాయతీలు' పంచాయతీ కార్యదర్శులు




**చట్టం కొల్చారం :** గ్రామపంచాయతీ కార్యదర్శులకు నిధులు సరిపడా లేవనేది నిజం. గ్రామపంచాయతీలు తమ అభివృద్ధి పనులకు ఇతర అవసరాలకు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన నిధులు సకాలంలో రాకపోవడం, పన్నుల వసూలులో సమస్యలు, ఆదాయ వనరులు తక్కువగా ఉండడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అలాగే నిధుల కొరత, గ్రామపంచాయతీలకు సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్లు, నిధులు వస్తాయి. కానీ కొన్నిసార్లు ఈ నిధులు సకాలంలో అందకపోవడం లేదా పూర్తిగా నిలిచిపోవడం వల్ల గ్రామపంచాయతీలు అభివృద్ధి పనులను చేపట్టడంలో ఇబ్బందులు పడుతున్నాయి. అలాగే పన్నుల విషయంలో సమస్యలు గ్రామపంచాయతీలు తమ సొంత ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆస్తి పన్ను ఇతర పన్నులను వసూలు చేస్తాయి. కానీ కొన్నిసార్లు పన్నులు వసూలు చేయడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇది గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీస్తుంది. గ్రామంలో అభివృద్ధి పనులు ఏమైనా చేద్దామంటే నిధుల కొరత కారణంగా గ్రామాలలో విధి దీపాలు, తాగునీటి సరఫరా, లాంటి అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుంది.

**ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు**

నిధులు లేకపోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు అభివృద్ధి పనులను సరిగ్గా పర్యవేక్షించలేకపోతున్నారు. అంతే కాకుండా బిల్లుల చెల్లింపులో ఆలస్యం కారణంగా వారు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మండలంలోని కొన్ని గ్రామాలలో సర్పంచ్ పదవి కాలం ముగిసిన నాటి నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు రాకపోయినా ఆర్థిక సంబంధిత పనులు చెత్త సేకరణ, ట్యాంకర్ నిర్వహణ, కార్యాలయ నిర్వహణ ఖర్చులు పంచాయతీ కార్యదర్శుల జీతం నుండి అప్పుల ద్వారా నిర్వహించడం జరుగుతుంది కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు ఆర్థిక భారం పెరుగుతూ పోవడం ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు విడుదల కాకపోవడం వలన ఆర్థిక సంబంధిత పనుల నిర్వహణ నిలిపివేయడం జరుగుతుంది అని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. అందులో భాగంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ తాళాలు అప్పచెప్పిన సంఘటనలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వం నుండి ఆర్థిక సంబంధిత పనులు చేయబడవు అంటూ పంచాయతీ కార్యదర్శులు కరాకండిగా చెబుతున్నారు. ఇకనైనా గ్రామ పంచాయతీలను ప్రభుత్వం ఆదుకుంటుందా.

## నూతన కలెక్టర్‌తో కాంగ్రెస్ నాయకుల మర్యాదపూర్వక భేటీ



**చట్టం నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణ రెడ్డిని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో వారు కలెక్టర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర NSUI ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి నిర్మాణం పక్కన విద్యాబోధన



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కేసీఆర్ నగర్ డబుల్ బెడ్రూంలో నడుస్తున్న ప్రభుత్వ ప్రైమరీ, హై స్కూల్, ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో మరియు సిబ్బందితో మాట్లాడిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం పక్కన రోజు కూర్చొని పాఠాలు వింటున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దుస్థితి పాలకులకు కనిపించట్లేదా...? ఇంతకంటే అవమానవీయమైన దుస్థితి ఇంకెక్కడైనా ఉంటుందా..! ఓట్ల కోసం ప్రజలకు కోట్లు ఖర్చుపెట్టే ప్రభుత్వాలు విద్యార్థుల కోసం ఒక కోటి రూపాయలు వెచ్చించి సొంత భవనాలను నిర్మించలేక మూడు సంవత్సరాల నుండి నిరుపేద కుటుంబాల కోసం నిర్మించిన డబల్ బెడ్రూంలో ప్రభుత్వ పాఠశాలలను నడుపుతున్నారు. దీనివల్ల అందులో చదువుతున్న దాదాపు 600 పైగా విద్యార్థులు డబల్ బెడ్ రూమ్ హాల్లో నిర్మించిన అటాచ్డ్ బాత్రూమ్స్ పక్కన కూర్చొని పాఠాలు వింటూ చదువుకుంటున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడానికి ఒక షెల్టర్ కూడా లేదు. విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని అరు బయట ఎండలో నిలబడి తినాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో పలుమార్లు అధికారులకు, స్థానిక నాయకులకు చెప్పినా నిధులు లేవని సొంత భవనం నిర్మించడానికి పునాది వేయలేదు. ఇలాంటి దారుణమైన పరిస్థితుల్లో ఇక్కడ విద్యార్థులు విద్యను అభ్యసించడం రాష్ట్ర ప్రభుత్వ పాలనకే సిగ్గుచేటు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మంత్రులు ఒకసారి ఈ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వారి సమస్యలకు ఒక పరిష్కారాన్ని చూపించే విధంగా నూతన భవన నిర్మాణాన్ని చేపట్టగలరని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## విజయవంతంగా అంగన్వాడీ మేళా కార్యక్రమం



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని బస్టాండ్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాలను సారం అంగన్వాడి మేళ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ప్రాజెక్టు ఐసిడిఎస్, సిడిపిఓ, హేమా భార్గవి హాజరయ్యారు. ఈ కార్యక్రమం శివ్వంపేట మండలం అంగన్వాడి సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో రెండు న్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు చిన్న పిల్లల నమోదు పెంచే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా ఉంటుందని ఐసిడిఎస్, సిడిపిఓ హేమ భార్గవి మాట్లాడుతూ అన్నారు. దీంట్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఉండే మెటీరియల్ మొత్తాన్ని ఈ కార్యక్రమంలో డిస్ప్లే చేయడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అక్కడికి వచ్చిన వారందరికీ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో ఏ విధంగా విద్యను అందిస్తున్నారు. అనే విషయంపై ప్రతి ఒక్కరికి తెలపడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల సూపర్వైజర్ మెహతా, అంగన్వాడీ టీచర్లు నవీన కృష్ణవేణి, ఆయా గ్రామాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిరసనలో అనూహ్య ఘటన



**చట్టం, నిజామాబాద్:** గ్రామీణ వైద్య సేవలను మెరుగుపరచాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఆర్.ఎం.పి, పి.ఎం.పి. గ్రామీణ వైద్యులు చేపట్టిన నిరసన ర్యాలీలో ఊహించని సంఘటన చోటు చేసుకుంది. వైద్యులు తమ దీర్ఘకాలిక డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న తరుణంలో, ఒక మహిళ చేసిన దాడి ఈ మొత్తం నిరసనకు భిన్నమైన కోణాన్ని ఆపాదించింది. పూలాంగ్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో, గ్రామీణ స్థాయిలో పేదలకు రాత్రింభవళ్లు వైద్య సేవలు అందిస్తున్న తమ కష్టాలను ప్రభుత్వం విస్మరిస్తోందని వైద్యులు వాపోయారు. నాణ్యమైన వైద్యం అందించడంలో తాము ముందున్నామని, తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు పేర్కొన్నారు. అయితే, ఈ నిరసన కార్యక్రమం జరుగుతుండగానే, ఒక్కసారిగా డిచ్‌పల్లికి చెందిన అశోక్ కుమార్ అనే ఆర్ఎంపీ వైద్యుడిపై ఒక మహిళ చెప్పుతో దాడి చేసింది. "వైద్యం కోసం వెళ్తే ఆ వైద్యుడు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు" అని ఆ మహిళ ఆరోపించింది. ఈ ఆరోపణ, దాడి ఘటన అక్కడ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సంఘటన గ్రామీణ వైద్యుల సేవలను ఒకవైపు, వైద్య వృత్తిలో నైతిక బాధ్యతలు, ముఖ్యంగా మహిళల భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశాలను మరోవైపు ప్రజల ఆలోచనకు తీసుకెళ్లింది. వైద్య సేవలు అత్యంత విలువైనవైనప్పటికీ, వాటిని అందించేవారి నైతిక ప్రవర్తన, రోగుల పట్ల వారి వైఖరి కూడా అంతే ముఖ్యమని ఈ ఘటన స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంత ఉందో, ఆ సేవలు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణంలో అందేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంతో పాటు వైద్య సంఘాలపై ఉందని ఈ పరిణామం గుర్తుచేసింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

## ట్రిబుల్ ఐటీ అధ్యాపకుడికి డాక్టరేట్

- **అభినందనలు తెలియజేసిన వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్**
- **వైర్లెస్ చార్జింగ్ రంగంలో డాక్టరేట్ పూర్తి చేసిన డా. భూక్యా భవ్‌సింగ్**



**చట్టం, బాసర:** డా. భవ్‌సింగ్ ఆర్జీయూకేటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో విధులు నిర్వహిస్తూ... ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి విభాగాధిపతిగా (HoD) బాధ్యతలు చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాదులోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీఎచ్‌డీ (డాక్టరేట్) డిగ్రీని పూర్తి చేసిన సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్ లు అభినందనలు తెలియజేశారు. "ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్ల కోసం ఇండక్టివ్ కపుల్డ్ వైర్లెస్ చార్జింగ్" అనే శీర్షికపై ఆయన పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ జి. సురేష్ బాబు సిబిఐటి ఏ హైదరాబాద్) గైడ్‌గా, ప్రొఫెసర్ బి. మంగు (ఉస్మానియా యూనివర్శిటీ) సహగైడ్‌గా మార్గనిర్దేశనం చేశారు. వైర్లెస్ చార్జింగ్ రంగంలో ఆయన చేసిన పరిశోధన భవిష్యత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధికి నూతన మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంది. ఇది తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా కూడా ఒక ముఖ్యమైన పరిజ్ఞాన కృషిగా గుర్తింపు పొందుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్, డా. భవ్‌సింగ్ ని అభినందించారు. అత్యాధునిక పరిశోధనలతో విద్యారంగాన్ని మెరుగుపరచడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం అని కొనియాడారు. అలాగే OSD ప్రొఫెసర్ మురళీధర్షన్ కూడా డాక్టరేట్ పూర్తి చేసిన డా. భవ్‌సింగ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్జీయూకేటి నుండి వెలువడుతున్న పరిశోధనాత్మక ప్రతిభ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన యువ ఇంజనీర్ గా డా. భవ్‌సింగ్ అందించిన సాంకేతిక సేవలకు పరమాణంగా నిలుస్తోంది. ఆయన విజయానికి సహోద్యోగులు, విద్యార్థుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## మాజీ ఎమ్మెల్యే పై గళం విప్పిన బిఆర్ఎస్ నాయకులు




**చట్టం ఆర్మూర్:** బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, ఆయన తమ్ముడు ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి లపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి అర్గుల్ సురేష్, నిరసన గళం విప్పి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం రోజు పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు సమస్యలతో అతలాకుతలం అవుతుంటే మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జీవన్ రెడ్డి, ఎటు పోయిండు అని ప్రశ్నించారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గా వ్యవహరిస్తున్న రాజేశ్వర్ రెడ్డి, ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేకుండా ప్రవర్తిస్తున్నాడన్నారు. ఆర్మూర్ లో పత్త లేకుండా కనబడకుండా పోయిండు అని మండిపడ్డారు. రైతుల వడ్లు కొనకుండా అనేక గోసాలు పెట్టిన రైతన్నల బాధ గాని ఇప్పుడు వస్తున్న ఇందిరమ్మ ఇండ్లు గాని ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక వైఫల్యం ఉన్న బయట పెట్టడంలో బిఆర్ఎస్ పార్టీ జీవన్ రెడ్డి పూర్తిగా ఆర్మూర్ నియోజకవర్గ నందు విఫలమైనారన్నారు. బిఆర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగుతున్న రాజేశ్వర్ రెడ్డి నీకు అర్హత లేదన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా నిన్ను ఏమైనా ప్రకటించారా అని ప్రశ్నించారు. అన్న ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు విర్రవీగుతూ పదవి చేపట్టావు కానీ ఇప్పుడు నీవు ఈ పదవికి అర్హత లేదన్నారు. గతంలో రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను టిఆర్ఎస్ కార్యకర్తలను అనేక మాటలు అన్నావన్నారు. మీ అన్న అయినటువంటి జీవన్ రెడ్డినే తిట్టి గెలవగానే నా అన్న అనుకుంటూ వచ్చి ఇప్పుడు మా కార్యకర్తల పైనే పెత్తనం చలా ఇస్తున్నావని మండిపడ్డారు. ఇకపై మీ ఆటలు నియోజకవర్గంలో కొనసాగావు అన్నారు. గతంలో మీరు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచర్ల దశరథ్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్లకు సన్మానం



**చట్టం, భైంసా:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సుమన్ టీవీ వారు ఇటీవలే ప్రకటించిన ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న బైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ ని, అదేవిధంగా ముధోల్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ గారిని ఈరోజు ముధోల్ నియోజకవర్గం అన్న బహుసాటే క్రాంతి సేన కమిటీ వారు శాలువాతో సన్మానించారు. డాక్టర్లు అందిస్తున్నటువంటి సేవలను గుర్తిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా మరెన్నో అవార్డులు రావాలని అన్న బహుసాటే క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలేరావు తెలపడం జరిగింది. ముధోల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ అందుబాటులో ఉండి వైద్య వృత్తి ద్వారా సేవలందిస్తున్నటువంటి డాక్టర్లకు అన్న బహుసాటే బృందం ప్రత్యేక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఏఎస్ఐ చిలిమ్కర్ గంగాధర్, ఉపాధ్యాయులు శంకర్ గోరేఖర్, అన్న బహుసాటే క్రాంతి సేన మహిళా అధ్యక్షురాలు బాసునూరే దురుపత్ బాయ్, సినిమా డైరెక్టర్ కొత్తూరు శంకర్, 108 టెక్నీషియన్ పూజారి లక్ష్మణ్, అన్న బహుసాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రబాన్, గణపతి, తానూర్ మండల యువ నాయకుడు సాయినాథ్ గాయక్వాడ్ యూరీ పాల్గొని సన్మానించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**చట్టం, శివ్వంపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట రూప్ల తండాలో సోమవారం నాడుశివంపెట్ మండల సీనియర్ నాయకులు పులిమామిపులిమామిడి నవీన్ గుప్తా, ఆధ్వర్యములో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్ల కోసం ఎదురు చూడవద్దని ఉద్దేశంతో పేదవాడు సొంతింటి కలను సాకారం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంపికైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని వారు వివరించారు. లబ్ధిదారులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ భుత్వం చేయలేని సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని వారు వివరించారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ కాంతారావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కమలా పుల్ సింగ్, మండల పార్టీ నాయకులు వారాల గణేష్, రాఘవరెడ్డి, యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, నాయకులు దుర్గ నాయక్, వంజరి గౌరీ శంకర్, ఇసు గారి అరుణ్, ఈసారపు రాజు గౌడ్, నారాయణ, కొత్తపేట శివరామ గౌడ్, లస్కరి ఆంజనేయులు, సోను తదితరులు పాల్గొన్నారు.

## తొనిగండ్లలో ఆయుష్ ఆధ్వర్యంలో యోగవాక్




**చట్టం, రామాయంపేట :** ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట మండలంలోని తొనిగండ్ల గ్రామంలో యోగా వాక్ నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఈ వాక్ ప్రారంభించారు. యోగ శిక్షకులు మాట్లాడుతూ ప్రతిరోజు గంటపాటు యోగా చేయడం వల్ల శరీరానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మౌనిక, గ్రామ పెద్దలు నాగులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు




**చట్టం మద్నూర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం కార్ల గ్రామంలో నాయబ్ తాసిల్దార్ శివరామకృష్ణ భూభారతి సదస్సులో పాల్గొన్నారు చిన్న తడ్గూర్ గ్రామంలో తాసిల్దార్ ఎండి ముజీబ్ పాల్గొన్నారు. ఈ భూభారతి సర్వే మండలంలో మూడవ తేదీ నుండి ఈనెల 20వ తేదీ వరకు కొనసాగుతుందని రైతులు దీన్ని సద్వినియం చేసుకోవాలని ఎంఆర్ఓ వెల్లడించారు. కర్లగ్రామంలో భూభారతి సదస్సులో 2 దరఖాస్తులు వచ్చినాయని తెలిపారు.అలాగే చిన్న తడ్గూర్ గ్రామంలో 13 దరఖాస్తులు వచ్చాయి మొత్తము 15 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని మండల తాసిల్దార్ ఎండి ముజీబ్ తెలిపారు,

## కరీంనగర్‌లో కవి వంగరి వెంకటేశంకు ఘనంగా సన్మానం




**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** ఫాదర్స్ డే సందర్భంగా భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డా: వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో రూపొందించిన నాన్నకు... ప్రేమతో... పుస్తక ఆవిష్కరణ వాగేశ్వరి పిజి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బరుపేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామమికి గ్రామానికి చెందిన మణిపూసల కవి శిరోమణి సప్తశతి పుస్తక రచయిత వంగరి వెంకటేశం ను కవి రచయిత కీర్తి పురస్కార గ్రహీత ఎన్వీ. రఘువీర్ ప్రతాప్ సన్మానించగా, డా: వైరాగ్యం ప్రభాకర్ ప్రశంసా పత్రంతో అభినందించారు. అనంతరం వారు నాన్నకు ప్రేమతో కవితా సంకలనానికి వెంకటేశం చక్కని కవితను అందించారని, అందులో నాన్నంటే నే గగనం ఎవరికి అందని శిఖరం స్వచ్ఛమైన సాగర కెరటం మచ్చలేని భానుని కిరణం మార్గం చూపే నావ గమ్యానికి జేర్చే త్రోవ అంటూ చక్కని పదజాలంతో ఆకట్టుకున్నారని కొనియాడారు. అంతకు ముందు హాజరైన కవులను సన్మానించారు.

## సి పి ని కలిసిన 7వ బెటాలియన్ కమాండెంట్



**చట్టం నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో 7వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కమిషనర్ కు పువ్వుల మొక్కను అందజేశారు. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణను సాదరంగా ఆహ్వానించి, అభినందనలు తెలిపారు. ఈ భేటీ ఇరువురు ఉన్నతాధికారుల మధ్య పరస్పర గౌరవాన్ని, సహకారాన్ని ప్రతిబింబించింది.

## వాలీబాల్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులుగా ఎన్.వి హనుమంత్ రెడ్డి



**చట్టం, శివ్వంపేట :** వాలీబాల్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఎన్ వి హనుమంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనందునా హైదరాబాద్లోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే రవీందర్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వివేకానంద మెమొంటో శాల్వాలతో సన్మానించరు,ఈ సందర్భంగా తనతో పాటు కలిసి కూర్చొని మాట్లాడుతూ మెదక్ జిల్లా వాలీబాల్ క్రీడలకు పుట్టినిల్లుని గుర్తు చేశారు,రానున్న రోజుల్లో వాలీబాల్ క్రీడాకారులను అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జాతీయ స్థాయి వరకు రాణించే విధంగా తమ వంతు సహాయాన్ని అందించాలని కోరినట్లు తెలిపారు ఎన్ వి హనుమంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు సారధ్యంలో వాలీబాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియాకు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యాన్నని ఇదంతా రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు ప్రత్యేక చొరవతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లు గుర్తు చేశారు .

# మన ప్రభుత్వం ప్రజా, రైతుల పక్షపాతి ప్రభుత్వం

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్
- రైతు నేస్తం రైతన్నల నేస్తం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**చట్టం మెదక్ ప్రతినిధి :** మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచ న్ పల్లి రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, ఉద్యానవన శాఖాధికారి ప్రతాప్ సింగ్, మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు అభిలాష్, అసిఫ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, రైతు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రైతు సంక్షేమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలని సదుద్దేశంతో అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. రైతాంగానికి భరోసా కల్పించే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని 57 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం శాస్త్రవేత్తలతో సుస్థిర వ్యవసాయంపై సలహాలు సూచనలు అందించడం, రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపేలా శాస్త్రవేత్తల సలహాలు సూచనలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా , రైతు బీమా, రుణమాఫీ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సుమారు 02 కోట్ల రూపాయలు వ్యయంతో 57 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని రైతు నేస్తం రైతన్నల నేస్తం ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. మన జిల్లాలో రైతు భరోసా రైతులకు 2, లక్షల 26,000 మంది రైతులకు 140 కోట్ల రూపాయలు ఇప్పటికే రైతుల ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 35 వేల మంది రైతులకు రాబోవు తొమ్మిది రోజుల్లో వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం ప్రారంభించడం జరిగిందని రైతులందరికీ సీజన్ కు ఎకరానికి 6000 రూపాయలు చొప్పున జమవుతాయని చెప్పారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలు ప్రభుత్వ సలహాలు సూచనలతో జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అధిక లాభం వచ్చే విధంగా ఆధునిక వ్యవసాయంపై సలహాలు సూచనలు అందిస్తారని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లకి సేవ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్ధుల గుట్టపై సోమవారం రోజు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి నవనాథ సిద్దేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ నంది మహారాజ్ ఆధ్వర్యంలో రామాలయం నుండి కోనేరు వరకు తిరిగి రామాలయం వరకు ఘనంగా పల్లకి సేవను భక్తి పాటలు పాడుతూ భజన చేస్తూ నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం కొండపై నిర్మిస్తున్న కాటేజీలకు దాతలు విరాళాలు ఏమైనా చేయదలిస్తే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కూతురు సుచరిత రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమెకు ఆలయ కమిటీ సభ్యులు శాలువ పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పిసీ గంగారెడ్డి, కోడిగల మల్లయ్య, చరణ్ రెడ్డి, జిమ్మీ రవి సంధ్య, కొంతం మంజుల మురళీధర్, బట్టు శంకర్, చందేసి శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, హజారి సతీష్, బాషెట్టి నరేష్, రామా గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్



**చట్టం, రామాయంపేట :** నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. నిజాంపేట మండల కేంద్రంతోపాటు నస్కల్, కల్వకుంట గ్రామాల్లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ చేపట్టామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల పండించే పంటలపై చీడపీడ లకు సంబంధించి శాస్త్రవేత్తల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, మౌనిక, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ షేక్ కోరుట్ల పట్టణ ఇందిరా రోడ్డులో సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్ అండ్ సర్వ శ్రీ హెర్బల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రిబ్బన్ కట్ చేసి సెంటర్ మ్యాక్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్ మ్యాక్స్ షాపింగ్ నిర్వాహకులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు సెంటర్ మ్యాక్స్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన



**చట్టం, రామాయంపేట :** నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా ఆరు మినీ ట్యాంకులకు భూమి పూజ చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో మినీ ట్యాంకులకు శంకుస్థాపన చేయడం జరిగిందని మినీ ట్యాంకులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మట బాబు, వై వెంకటేశం, గరుగుల శ్రీనివాస్, పర్ష గౌడ్, బాగులు, తిరుపతి, నాగరాజు, లక్ష్మణ్, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా నియామకం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నక్కల ఓంకార్ రెడ్డి,ని పార్టీ నియమిస్తూ నియామక పత్రాన్ని ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ మండల అధ్యక్షులు వినోద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించేందుకు ప్రతి నాయకుడు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గనికి దిశా నిర్దేశం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణి

**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలయైన బట్టు గంగా మోహన్, సూరినీడా సుమలత, సూరినీడా సాయి లత, జంగా నాగమణి లకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణి చేసిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెపూర్, హరిపూర్ గ్రామాలలో 60 ఇండ్లకు 5 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, ఇతర ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా బోనమెత్తిన పద్మక్క



**చట్టం, రామాయంపేట :** మెదక్ పట్టణ నల్లపోచమ్మ బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి యేడు మృగశిర కార్తెలో అమ్మవారికి బండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ పాల్గొని శ్రీమాతా నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి పంటలు, వర్షాలు సమృద్ధిగా కురవాలని, జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాల తో జీవించాలని నల్ల పోచమ్మ తల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, ఆలయ ధర్మకర్తలు లింగారెడ్డి, మల్లారెడ్డి, రామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, కృష్ణ గౌడ్, మోహన్, శ్రీను నాయక్, అరుణ్, కిరణ్, భువన్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**చట్టం, రామాయంపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన టంకరి భారతి,కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గ్రామ కార్యదర్శి నర్సింలు, మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు నిర్మించాలనే కృచనిత్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం శుభసూచకమన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణానికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు నిజాంపేట మండల గ్రామ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు కొమ్మటబాబు, గరుగుల శ్రీనివాస్, శ్రీధర్ బ్యాగరి చంద్రం, టంకరి లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు



**చట్టం, జగిత్యాల :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా 3 వ మహాసభలు ఈనెల 18న జరుగనున్నాయని జగిత్యాల జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని జగిత్యాలలోని ఆయన నివాసంలో నాయకులు సోమవారం కలిసి మహాసభలో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందించారు. రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు, జగిత్యాల జిల్లాలోని సభ్యులు పాల్గొంటారని వారు జీవన్ రెడ్డి కీ వివరించారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, భోగ శ్రావణి, ఆడువాల జ్యోతి లనుమహాసభలకు ఆహ్వానిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొన్నారు. దేవిశ్రీ గార్డెన్లో బుధవారం ఉదయం 11 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని ప్రాథమిక సభ్యులు సకాలంలో హాజరు కావాలని జిల్లాపూర్వ అధ్యక్షులు ఎన్.జైపాల్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ధ్యావర సంజీవ రాజు, ఎన్నం కిషన్ రెడ్డి, ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్, రాగం రమేష్ తదితరులు కోరారు.

## నూతన మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వడి కృష్ణారావు

**చట్టం కోరుట్ల:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో నూతనంగా మంత్రులుగా నియమింపబడ్డ మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాకిటి శ్రీహరి లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సచివాలయం మంత్రుల నివాస గృహ సముదాయంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మంత్రులు వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాకిటి శ్రీహరి లను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, సైదు గంగాధర్ తదితరులు ఉన్నారు.

## న్యాయవాదులపై జరిగిన దాడిని నిరసన




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** ఈనెల 14న హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టు సంబంధించిన న్యాయవాదులు పి నారాయణ మరియు శైలేష్ సక్సేన లపై దారుణంగా దాడి జరిగిన నేపథ్యంలో న్యాయవాదులపై నిరంతరం జరుగుతున్న దాడులను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బస్వరాజు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు అందరితో కలిసి విధులు బహిష్కరణ చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సమావేశ హాల్లో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం సత్వరమే తీసుకొచ్చి న్యాయవాదులు వారి వ్యక్తిగతమైన పనుల కోసం వాళ్ళ జీవితాన్ని ఫణంగా పెట్టట్లేదు సమాజంలో ఉన్నటువంటి రుగ్మతల విషయమై సామాన్యుడికి న్యాయం కోసం కొట్లాడే కార్యక్రమంలో వాళ్ల వీధుల నిర్వహణకు అడ్డుపడి వాళ్ళ పైన చేస్తున్న దాడులకు నిరసనగా ఈ బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చి వాళ్ళకి న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బస్వరాజ్, జనరల్ సెక్రెటరీ పి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ శంకరయ్య, జాయింట్ సెక్రెటరీ పి ఆనంద్, సీనియర్ న్యాయవాదులు కమల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లవ కుమార్, బి శంకరయ్య, మాధవరెడ్డి, జిల్లా లీగల్ సేల్ చైర్మన్ టి వెంకటేష్, వివిధ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## భర్తకు ఏడేళ్ల జైలు..



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** భార్య మృతికి కారణమైన భర్తకు న్యాయస్థానం ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. దేవునిపల్లి గ్రామానికి చెందిన గొల్ల భార్గవికి గాంధారి మండలం పెద్ద పోతంగల్ గ్రామానికి చెందిన ముక్కర శ్రీనివాస్తో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే పెళ్లయినప్పటికీ నుంచి భర్త, అత్త ఇద్దరూ అదనపు కట్నం కోసం వేధించేవారు.ఈ విషయమై పలుమార్లు పంచాయతీలు చేసినప్పటికీ శ్రీనివాస్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. బాబు పుట్టిన తర్వాత భార్గవిని అత్తగారింటికి పంపించగా భర్త, అత్తల వేధింపుల కారణంగా ఆమె విషం తాగింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కొన్నిరోజులకు మృతి చెందింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. భార్గవి మృతికి భర్త శ్రీనివాస్, అత్త లక్ష్మి కారణమని సాక్ష్యాలతో నిరూపించారు. దీంతో న్యాయస్థానం శ్రీనివాస్కు ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చిందని ఎస్పీ తెలిపారు.

## కష్టపడి చదివితే మంచి ఫలితాలు



**చట్టం, తూప్రాన్ :** తూప్రాన్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో సోమవారం టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పాల్గొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే కావలసిన రంగాన్ని ఎంచుకోవాలని క్రీడారంగంలో మంచి భవిష్యత్తు ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తమ సమస్యలను బుక్లెట్ రూపంలో ఎమ్మెల్సీకి అందించారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి, ఆపస్ నాయకులు బిజెపి నాయకులు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాలుదాస్ మల్లేష్ గౌడ్, జానకిరామ్ గౌడ్, తాటి విట్టల్, జమాల్పూర్ నర్సోజి మహేష్ గౌడ్, సాయిబాబాగౌడ్ మన్నె సాయి ముదిరాజ్ , మధుసూదన్, పోతరాజు శరత్, నవీన్ తదితరు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 03 రోజుల జైలు శిక్ష



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 9 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా వారికి 14,000/ రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన ఉప్పల నరేష్,అనంపెల్లి నగేష్ లకు 03 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు తెలిపారు.

## స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమం



**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని లోని స్థానిక మున్సిపల్ టీ జంక్షన్ వద్ద స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడం జరిగింది. వారు వారి తల్లిదండ్రులకు, వారికి తెలిసిన వాళ్లకి ట్రాఫిక్ నియమాల గురించి చెప్పాలని ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు పిల్లలకు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు జి. హరి శేఖర్ ,ఎన్. రామరాజు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వర్ రావు తెలిపారు.

## ఘనంగా జర్నలిస్టు ముండ్రాతి బాలేష్ జన్మదిన వేడుకలు



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు ముండ్రాతి బాలేష్ జన్మదిన వేడుకలు సోమవారం నాడు మండల కేంద్రమైన శివ్వంపేట సమీపంలోని ఒక ప్రైవేటు గెస్ట్ హౌస్ లో ఘనంగా జరిగాయి.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి ఆధ్వర్యంలో జర్నలిస్టు బాలేష్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు పాల్గొని బాలేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఇసుగారి మల్లేష్, జర్నలిస్టులు బాసంపల్లి పోచ గౌడ్, పెద్ద గౌని నటరాజ్ గౌడ్, బాసంపల్లి కిషోర్ గౌడ్, బుర్ర మహేష్ గౌడ్, పల్లె వీరేష్, పోల్దాస్ వెంకటస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు సంక్షేమ ఆసుపత్రి ఉపయోగంలోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించిన అధ్యక్షులు భాస్కర్




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మాతా శిశు మరణాలు తగ్గించి, గ్రామీణ ప్రాంత మహిళల, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకొని వారికోసం దాదాపు రూ 8.50 కోట్లు ఖర్చుపెట్టి, జగిత్యాల జాతీయ రహదారికి సమీపంలో ఆసుపత్రిని నిర్మించి గత ప్రభుత్వంలో ప్రారంభం చేసి 2సం"లు అయినా కూడా ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుక రావడం లేదు కాబట్టి ఆ ఆసుపత్రిని ఉపయోగంలోకి తీసుకొచ్చి పట్టణ, గ్రామీణ ప్రాంత మహిళలు గర్భిణీల యొక్క ఆరోగ్యానికి భద్రతని, భరోసా ని ఇవ్వాలని, అదేవిధంగా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యుల నియామకాలు, ఇతర నర్సింగ్ తదితర సిబ్బందిని పూర్తి చేసి 8.50 కోట్ల ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన మాతా శిశు ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ధర్మపురి ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో నిన్న ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ధర్మపురి ఇన్చార్జి ఓరుగంటి చంద్రశేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, దివిటి శ్రీధర్, మండలోజీ సూరజ్, అనందస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత



**చట్టం ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి అధ్యక్షతన మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అలాగే పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు పాఠశాలల పరిశుభ్రత దాని ఆవశ్యకత అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండల రిసోర్స్ పర్సన్ గా శివశంకర్ వ్యవహరించారు. వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాల శుభ్రంగా ఉండాలి టాయిలెట్లు శుభ్రంగా ఉంచుకోవాలని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు విద్యార్థులు అన్నం తినే ముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్ని పాఠశాల స్కావెంజర్లు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కౌన్సిల్ సమావేశం




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కౌన్సిల్ సమావేశము ఈ నెల 17 మంగళవారం ఉదయం 10 గంటలకు జయశంకర్ జిల్లా భూపాలపల్లిలోని కొమురయ్య భవన్ లో నిర్వహిస్తున్నట్టు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు భీమనాధుని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి చింత కింది కుమారస్వామి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. సమాజంలో సగ భాగానికి పైగా ఉన్న బీసీలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని , బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తగిన కార్యక్రమాలను రూపొందించుకోవడానికి జరుగుతున్న ఈ సమావేశానికి జిల్లా సమితి సభ్యులు, ఆహ్వానితులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని సత్యనారాయణ, శ్రీకాంత్ లు ఆ ప్రకటనలో కోరారు.

## గణపతి తయారీ కేంద్రంలో విద్యుత్ ప్రమాదం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో నిన్న జరిగిన దురదృష్టకర విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన వైద్యులను కలిసి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. బాధితుల త్వరిత గతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారికి అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇక ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 20 లక్షలు, గాయపడిన వారికి 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సురభి నవీన్ కుమార్ తోపాటు బీజేపీ ముఖ్యనాయకులు వివిధ పాదాధికారులు తదితరులు ఉన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సోదా రామకృష్ణ

**చట్టం /పరకాల :** పరకాల పట్టణానికి చెందిన మహమ్మద్ అంజద్ పాషా సహనసుల్తానాల విందు పరకాల పట్టణం లోని ఆర్ఆర్ గార్డెన్ లో జరగగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వారితో పాటు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ సభ్యులు ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# కబ్జా చేసిన భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలి

▸ **తాహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా**




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆర్మూర్, కోటార్మూర్, పెర్కిట్ పరిధిలోని ప్రభుత్వ అసైన్మెంటు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సోమవారం రోజు ఆర్మూర్ తాహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆర్మూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్, పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్యలు మాట్లాడుతూ, ఆర్మూర్ పట్టణంలోని 36 వార్డులలో గల ప్రభుత్వ అసైన్మెంట్ భూమి, ఇరిగేషన్ కెనాల్ కు సంబంధించినటువంటి ప్రభుత్వ భూమి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్లాట్లు చేసి అమ్మి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని అన్నారు. కోటార్మూర్, పెర్కిట్ లలో గల డిస్ట్రిబ్యూటరీ సర్వే నంబర్ 82/2/1/2 నిజాంసాగర్ కెనాల్ స్థలం ఎకరం 38 గంటల భూమిని బోడ మీద భాజన్న, గత కొన్ని సంవత్సరాలుగా ఇతరులకు అద్దెకు ఇచ్చి లక్షల రూపాయలు సంపాదించుకున్నాడని అన్నారు. కోటార్మూర్ లో గల సర్వే నంబర్ 202లో ఒక ఎకరం ఏడు గుంటల స్థలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా నిర్మాణాన్ని చేపడుతున్న అధికారులు చోద్యం చూస్తూ ఊరుకుంటున్నారని అన్నారు. కోటార్మూర్ లో సర్వేనెంబర్ 120/8, మూడు గుంటల భూమి సర్వే నంబర్ 129/9 లో 13 గుంటల భూమి సర్వే నంబర్ 150లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కోనుగోలు చేసి ఖాతా నెంబర్577 మార్చి రియల్ ఎస్టేట్ చేస్తున్నారని అన్నారు. వెంటనే ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల కోసం లేదా పేదలు ఉండటానికి ఇంటి జాగా కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేయిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా కోటార్మూర్, పెర్కిట్ నిజాంసాగర్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ పైన అక్రమంగా కడుతున్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేసినప్పటికీ కేవలం అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులు వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారుల నుండి రికవరీ చేసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వారు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్నప్పటికిని అక్కడ ప్రభుత్వం వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం కానీ పట్టాలు ఇవ్వటం గాని రోడ్డు సమస్య పరిష్కారం చేయటం గాని పట్టించుకోవడం లేదని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న చోద్యం చూస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు బుర్ర నాగరాజ, సాయిలు, కుల్దీప్ శర్మ, ఎర్రన్న, లక్ష్మి కల్లుబాయి, హనీఫా, ఓంకార్, లాల్యానాయక్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ వివరణ.**

ఆర్మూర్ తాహసిల్దార్ ఎన్ సత్యనారాయణ, మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో ప్రభుత్వ బోర్డులు పెట్టి సరిహద్దులన్నీ కంచ వేయిస్తామని అన్నారు. కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కృష్ణవేణి కళాశాలలో ఇంటర్ ఇంప్రూవ్ మెంట్ మార్కుల సునామీ!!



**చట్టం రామగుండం :** సోమవారం రోజున విడుదలైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ ఫలితాల్లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారు ప్రథమ సంవత్సరం ఎంపీసీ టి.శశాంక్ 466/470, MD హుజాయిఫా 466/470, CH కార్తీక్ 466/470, CH సాత్విక 465/470, D హర్షవర్ధిని 465/470, CH వర్షిత్ 465/470, బైపీసీ ఎం.సాత్విక 435/440, సీఈసీ ఆర్. భవ్య 490/500, ముస్కాన్ అంజుమ్ 487/500 మార్కులు సాధించి రికార్డు సృష్టించినట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్. పట్టుదల, సాధన, లక్ష్యం విజయానికి సూత్రాలు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి విశిష్ట కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ M వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్ నర్సింగరావు లెక్చరర్లు పాల్గొన్నారు.

## కన్న తండ్రిని హత్య చేసిన కూతురు



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం లోని ధర్మారం(ఎ) గ్రామంలో సోమవారం దారుణం చోటుచేసుకుంది. కన్న తండ్రిని ఓ కూతురు రోకలి దొడ్డుతో కొట్టి హత్య చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవీపేట్ మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన పల్లపు నరసయ్య (54) ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో మృతుడి చిన్న కూతురైన మక్కల వర్షిని (మమత) ఇంట్లో ఉన్న రోకోలిదుడ్డుతొ తన తండ్రి తల మీద కొట్టి చంపింది. విషయం తెలుసుకున్న నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, నార్తన్ రూలర్ సిఐ శ్రీనివాస్, నవీపేట్ ఎస్ ఐ వినయ్ తొకలిసి సంఘటన స్థలాన్ని చేరుకొని మృతుడి అన్న కొడుకు అయిన పల్లపు గంగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయాలని ప్రజావాణిలో వినతి



**చట్టం, నిజాంసాగర్:** బంజపల్లి గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం గత మూడు సంవత్సరాలుగా పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామ ప్రతినిధులు గ్రామ పంచాయితీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలన్న అభ్యర్థనతో నిజాంసాగర్ మండల తహసిల్దార్ బిక్షపతికి ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు వారు మాట్లాడుతూ..మూడు సంవత్సరాల క్రితం టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రారంభమైన పంచాయతీ భవన నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్రజలు తమ పలు అవసరాలకు సంబంధించి పంచాయతీ కార్యాలయ సేవలు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారు. కావున భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలి అని కోరారు. దీంతో స్పందించిన తహసిల్దార్ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజపల్లి గ్రామ అధ్యక్షులు అనీస్ పటేల్, పసుల రాములు, గాండ్ల రమేష్, జమిల్, రాము రాథోడ్, ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ కి మెమోరాండం



**చట్టం రామగుండం :** ఆర్జీ 1 ఏరియా అధికారుల సంఘం ఆధ్వర్యంలో పలు సమస్యలపైనా ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అధికారుల వేతనాలలో భాగమైన 202223 పి.ఆర్పి చెల్లింపు, కోల్ ఇండియాలో 202324 పి.ఆర్పి చెల్లింపుకు సంభందించి ఉత్తర్వులు కూడా వెలువరించడం, ఉచిత విద్యుత్తు, IIT/IIM ఫిజురీయింబర్స్‌మెంట్, 200714 PRP, పారదర్శకమైన పదోన్నతి పాలసీ, బదిలీలు మరియు ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్య జాప్యంపై తీవ్ర అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేశారు. కావున 23th, జూన్ లోపు సమస్యలు పరిష్కారం కాని యెడల 24th, జూన్ నుండి నల్ల బ్యాడ్జీలు ధరించడం, రిలే నిరాహార దీక్షలు చేయడం, రూల్స్ ప్రకారం పని చేయడం వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టి అసంతృప్తి వ్యక్తం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధికారుల సంఘం ప్రెసిడెంట్ B. మల్లేశం, జనరల్ సెక్రెటరీ కోలా మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ Dr. విష్ణు మూర్తి, అంజయ్య, దామోదర్, అన్వేష్, ఏరియాలోని అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**చట్టం, నిజాంసాగర్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి ఉత్తీర్ణులైన బాల బాలికలకు రాష్ట్రంలోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ లలో ఉన్న క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి 19 వ తేదీ వరకు గవర్నమెంట్ హై స్కూల్ నిజాంసాగర్ నందు ఆసక్తి గల విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. 19 వ తేదీ ఉదయం 9:30 నుండి ఫిజికల్, మెడికల్ పరీక్షలు నిర్వహించబడుతాయని ఆయన అన్నారు. మండలం నుండి పదిమంది బాలురు, పదిమంది బాలికలను ఎంపిక చేసి జిల్లా కేంద్రంకు పంపడం జరుగుతుందని, జిల్లాలో ఈనెల 23 నుండి అక్కడ అర్హులైన విద్యార్థులు ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు గవర్నమెంట్ హై స్కూల్ నిజాంసాగర్ ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయులు వెంకట్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ హైదరాబాద్‌లో నూతన తెలంగాణ రాష్ట్ర పశువర్ధక, మత్స్య, డైరీ డెవలప్మెంట్, క్రీడల మరియు యువసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని యువతకు మెరుగైన అవకాశాలు, క్రీడల్లో ప్రోత్సాహం, గ్రామీణ ప్రాంతాలలో పశువుల సంరక్షణ, మత్స్య, డైరీ రంగాల్లో ఆధునికీకరణ కోసం రామగుండం నియోజకవర్గం తరఫున తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.

## విధి ఆడిన వింత నాటకంలో తప్పు ఎవరిది ?



**చట్టం కోరుట్ల :** విధి ఆడిన ఇంత నాటకం అంటే ఇదేనేమో ఎప్పుడు వింటుంటాం కానీ అప్పుడప్పుడు ప్రత్యక్షంగా చూస్తుంటాం అలాంటి ఓ ఘటన కోరుట్ల పట్టణంలో చోటుచేసుకుంది ఆదివారం కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కన గల ఓ విఘ్నేశ్వరుల తయారీ కేంద్రంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన అల్వాల వినోద్ కు ఇద్దరు చిన్న ఆడపిల్లలు వయస్సు 33 సంవత్సరాలు విగ్నేశ్వరుని ప్రతిమ ఆయన షాపులో నుండి పక్క షాపులోకి తరలిస్తుండగా పైన ఉన్న విద్యుత్ వైర్లు తగిలి ఇరువురు మృతి చెందారు అందులో అల్వాల వినోద్ బాలాజీ కళా ఆర్ట్స్ యజమాని కాగా మరొకరు బంటు సాయి 28 సంవత్సరాలు కల యువకుడు మృతి చెందడంతో వారి మరణానికి కారకులు ఎవరు తప్పు ఎవరిది ? శిక్ష ఎవరికి ? అనే ప్రశ్న వారి కుటుంబ సభ్యులు బంధువుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనేక సంవత్సరాల నుండి ఈ 133/11 మెయిన్ విద్యుత్ తీగలు నిబంధనలకు విరుద్ధంగా చాలా కిందకు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కోరుట్ల మేట్ పల్లి జాతీయ రహదారి ప్రక్కన గల అనేక మామిడికాయ దుకాణ యజమానులు విగ్నేశ్వరుల మండప నిర్వాహకులు పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం జరిగిన ప్రమాదంలో ఇరువురు మృతి చెందగా ఏడుగురు ప్రమాదానికి గురై పలు ఆసుపత్రులలో ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయం తెలిసిందే ఇట్టి ప్రమాదానికి పరోక్షంగా విద్యుత్ అధికారులేనని వారు పేర్కొంటున్నారు. విద్యుత్ అధికారులు ఇందులో మాత్రమే ఏమీ లేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ జరిగిపోయిన ప్రమాదానికి రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి చిన్న వయసులోనే భర్తలను కోల్పోయిన వారు పిల్లలతో బతుకు జట్కా బండి నెట్టేది ఎలా ఇప్పటికైనా మరిన్ని ప్రమాదాలు జరగకముందే విద్యుత్ అధికారులు 133/11 మెయిన్ వైర్లను వ్యాపార వాణిజ్య సముదాయాలకు దూరంగా నిబంధనల ప్రకారం చాలా ఎత్తులో ఏర్పాటు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి భారీ ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత నాయకులు, అధికారులు బాధిత కుటుంబాలను ఓదార్చటం మాత్రమే కాకుండా వారి ఆర్థిక పరిస్థితులు గమనించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారి కుటుంబానికి సరిపడా కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా అందించి వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## డిప్యూటేషన్ వ్యవస్థ రద్దు చేయాలి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ విద్యా కమిషన్ నెంబర్ చారకొండ వెంకటేష్‌కు బహుజన సమాజ్ పార్టీ నాయకులు తుప్పరి కుమార్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. డిప్యూటేషన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు. వెలిజర్ల ప్రభుత్వ పాఠశాలలో ఫిజిక్స్ టీచర్లు డిప్యూటేషన్ పై ఇతర స్కూళ్లకు వెళ్లిపోవడంతో అక్కడి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తుప్పరి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, ప్రాయోగిక సబ్జెక్టుగా ఫిజిక్స్‌కి ప్రత్యేక శిక్షణ అవసరమని గుర్తు చేశారు. వారు మాట్లాడుతూ ...ఒక పక్క బోధన సిబ్బంది లేక విద్యార్థుల బలహీనత పెరుగుతోంది. మరోపక్క ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయని విధానంతో పాఠశాలలు నిర్మాణ హీనంగా మారుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులను మళ్లీ నియోజకవర్గ పాఠశాలలకు పంపించాలని, ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని తుప్పరి కుమార్ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని విరుచుకుపడిన నేతలు ... విద్య అనేది గతి కోసం చేసే పోరాటం అని గుర్తు చేశారు. తాము విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోమల మల్లేష్, కొమ్ము కిరణ్, పెద్దింటి మహేష్, కొండేటి శరత్ మరియు ఆశ్విన్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సికన్వెన్షన్ హాల్లో సోమవారం రోజు ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణానికి చెందిన సుమారు 50 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్మూర్ నియోజకవర్గ ఆర్మూర్ పట్టణ, ఆర్మూర్ రూరల్, నందిపేట్, డొంకేశ్వర్, ఆలూర్ మండలాల ముఖ్య నాయకులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో గెలుపే దిశగా పనిచేయాలని, అంతే కాకుండా పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చిన కలిసి కట్టుగా పనిచేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్, నందిపేట్, డొంకేశ్వర్, ఆలూర్, మండలాల అధ్యక్షులు చిన్నారెడ్డి, మందమైపాల్, భూమేష్, ముక్కెర విజయ్, ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లు పండిత్ పవన్, లింగ గౌడ్, ఆర్మూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విట్టెం జీవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

▸ **85 దరఖాస్తులు స్వీకరణ**

▸ **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**చట్టం మెదక్ ప్రతినిధి :** ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపుకలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం (85) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు 36, పింఛన్లు 02 ఇందిరమ్మ ఇండ్లు 17, ఇతర సమస్యలు 30 మొత్తం 85 వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ లో తప్పిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బట్టు నాగార్జున, గత కొద్ది రోజుల క్రితం దుబాయ్ దేశంకి బ్రతుకు దేరువు కోసం వెళ్ళారు. గల్ఫ్ దేశంలో అతను అక్కడ మానసిక పరిస్థితి దెబ్బ తినడం కారణంగా తప్పి పోవడం జరిగిన విషయం తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉండి తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, తో మాట్లాడి తగిన సహాయం చెపిస్తానని హామీ ఇచ్చిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం కొరకు 5 ఎకరాల స్థలం మంజూరు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇటీవల జువ్వాడి రత్నాకర్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు క్రీడాకారులు క్రీడా మైదానం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు క్రీడా మైదానం మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద క్రీడా మైదానం కొరకు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బంధాలు భారమై 'పోయా'యా



మన చిన్నతనంలో ఎవరైనా బంధువులు ఇంటికి వస్తే కనీసం రెండు మూడు రోజులు ఉండేవారు. వంటలు కూడా రోజూ ఎలా ఉండేవో అలాగే ఉండేవి. ప్రత్యేకించి ఏమీ వండేవారు కారు. ఆరుబయట నులక మంచాలు వేసుకుని పడుకోవడం...కబుర్లు చెప్పుకుని పడుకోవడం...మూడు పూటలా అన్నమే తినడం...మూడో రోజు వారు తిరిగి ప్రయాణం అయ్యే సమయానికి వారి చెప్పులు కనిపించేవి కావు. ఇల్లంతా వెతికినా కనిపించవు. అంతలో వాళ్ళు ఎక్కాల్సిన బస్సు వచ్చి వెళ్ళిపోతుంది. అప్పట్లో రోజుకు ఒకటో రెండో బస్సు సర్వీసులు. కొన్ని ఊళ్ళకైతే అవి కూడా ఉండేవి కావు. ఆ బస్సు వెళ్ళగానే చెప్పులు ప్రత్యక్షం అయ్యేవి. బంధువులు మరొక రోజైనా ఉండాలనే కోరికతో ఇంటివాళ్లే చెప్పులను దాచిపెట్టేవారు. రానురాను మనం ఆధునికత సంతరించుకున్న తరువాత బంధుత్వాల బలం సన్నగిల్లిపోయింది. ఇక గత రెండు మూడు దశాబ్దాలుగా బంధుత్వాలు మొక్కుబడిగా మారిపోయాయి. ఒకే పట్నంలో ఉంటున్నా కూడా ఏడాదికో రెండేళ్లకో ఒకసారి కలుసుకోవడం జరుగుతున్నది. అంతా ఫోన్ కాల్స్,వీడియో కాల్స్ మధ్య ముచ్చట్లు. ఉమ్మడి కుటుంబాలు విడిపోయాక అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లలో ఆర్థికంగా బలవంతులైన వారు తమ సొంత కుటుంబంలోని బలహీనులను దూరంగా పెట్టే జాడ్యం ప్రారంభం అయింది. డబ్బున్న బంధువులకు ఒకరకమైన మర్యాదలు, డబ్బులేని బంధువులకు మరొకరకమైన మర్యాదలు జరిపే ఆచారం మొదలైంది. ఒకే ఇంట్లో పుట్టినప్పటికీ, అంతస్తుల మధ్య తేడా పెరిగాక సొంతవాళ్ళం అన్న మమకారం నశించి మనం బంధువులం అని చెప్పుకోవడం మొదలు పెట్టారు. డబ్బులేని బంధువులు మన ఇంటికి వస్తున్నారంటే వారు మనలను అప్పు అడగడానికి వస్తున్నారు అని తప్పుడు అంచనాలు వేసుకుంటున్నారు. ఒక వేళ ఇంటిలో వున్నారా అని ఫోన్ చేస్తే అయ్యో మేము లేము అని సమాధానం. ఇక సొంత అన్నదమ్ములైనా, అక్కాచెల్లెళ్ళే అయినా, ఏవైనా ఫంక్షన్స్ ఉంటె తప్ప కలుసుకోవడం లేదు. మామూలుగా వెళ్లి చూడటం, పలకరించడం అనేది తగ్గిపోయింది. ఆ ఫంక్షన్స్ కు కూడా భోజనాలకు గంట ముందుగా వెళ్లడం, భోజనాలు అయ్యాక వెంటనే "పనులు ఉన్నాయి" అని వంక చెప్పి వెళ్లిపోవడమే చాలా గృహాల్లో చూస్తున్నాము. మనుషుల మధ్య ఆత్మీయత అనేది చాలా అరుదుగా కనిపిస్తున్నది.సంవత్సరానికి కనీసం పన్నెండు సార్లైనా ఒకరినొకరు కలుసుకుని ఒకరి ఇళ్లలో మరొకరు భోజనాలు చేసుకుని కాసేపు కబుర్లు చెప్పుకుని వీలయితే ఆ రాత్రికి అక్కడే ఉండే పద్ధతులు పాటించే కుటుంబాల్లో కాస్తో కూస్తో బంధాలు అనేవి కనిపిస్తున్నాయి. అలా కాకుండా ఏవైనా ప్రత్యేక ఫంక్షన్స్ లో మాత్రమే కలుసుకుని, కేటరింగ్ భోజనాలు చేసేసి వెళ్లిపోయే కుటుంబాల్లో బంధాలు గట్టిగా ఉండవు. వందలమంది అతిధులు హాజరయ్యే వేడుకల్లో ప్రత్యేకించి ఏ ఒక్క దగ్గరి బంధువునో, తోబుట్టువులనో ప్రత్యేకంగా మర్యాద చెయ్యడం, వారితోనే కూర్చుని ముచ్చట్లు చెప్పడం అనేది జరిగే పని కాదు. అందుకే ఎలాంటి వేడుకలు లేకపోయినా, కనీసం నెలకొక్కసారైనా ఒకరితో ఒకరు కలుసుకుని సాదాసీదా ఆత్మీయ భోజనం చేసి ఆనందంగా వెళ్లిపోవడం బంధాలను బలంగా ఉంచుతాయి. చాలామంది మాకు టైం లేదు అని సాకులు చెబుతుంటారు. ఏడాదికి ఎన్నో ఆదివారాలు,వివిధ పండుగలు వున్నాయి. అయినా ఒకరి కష్టసుఖాలు మరొకరు పంచుకోవడం లేదు. ఒకప్పుడు పెళ్ళిళ్ళు, మిగతా శుభ ,అశుభ కార్యక్రమాల సందర్భంగా సహపంక్తి భోజనాలు చేసేవారు. అరటి ఆకులో అన్నం తినేవారు. ఇప్పుడు ప్లాస్టిక్ ,పేపర్ ప్లేట్స్ అందుబాటు లో వున్నాయి. కడుపారా నవ్వు కునే రోజులు కరువు అయినాయి. నేను బిజీ అనే ఊత పదం అందరి నోట వినిపిస్తూ ఉంటుంది. అక్కా, చెల్లెళ్ళు, ఆన్న దమ్ముల ,దగ్గరి బంధువుల కలయిక నిత్యం వుండాలనే ఉద్దేశ్యంతో బలగం సినిమా తెరకు ఎక్కింది. ఈ సినిమాను అందరూ తప్పకుండా చూడాలి. ఇప్పటికే గ్రామాల వారీగా రాత్రి వేళ ముఖ్య కూడళ్లలో ప్రొజెక్టర్ ద్వారా ఈ సినిమా చూపిస్తున్నారు.దూరమైన ఆన్న,దమ్ములు, అక్కా చెల్లెళ్ళు రక్త సంబంధీకులు సినిమా చూసి మనసు కరిగి దగ్గర అవుతూ వున్నారు.బంధాలకు, బంధుత్వాలు కు విలువ ఇవ్వండి.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా 9848445134.**

## తెలంగాణకు కొత్తగా ఏడు నవోదయ విద్యాలయాలు




**చట్టం హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం మరింత బలోపేతం కానుంది. రాష్ట్రానికి కొత్తగా మంజూరైన ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ విద్యాశాఖ అధికారులు నవోదయ విద్యాలయాల అధికారులతో నేడు హైదరాబాద్‌లో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగా మంజూరు చేయబడిన నిజామాబాద్, జగిత్యాల, మహబూబ్ నగర్, మేడ్చల్‌మల్కాజ్ గిరి, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, మరియు సూర్యాపేట జిల్లాల్లోని నవోదయ విద్యాలయాల ప్రారంభానికి సంబంధించిన ప్రణాళికపై చర్చించారు. అన్ని పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి, జూలై 14, 2025 నుండి ఈ విద్యాలయాల్లో తరగతులు ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఈ ఏడు నవోదయ విద్యాలయాల ప్రారంభంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్య అందుబాటులోకి రానుంది. కేంద్రీయ విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడిచే నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయం తెలంగాణ విద్యా వ్యవస్థకు ఒక శుభవార్తగా మారింది.

## అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు



**చట్టం, కుంటాల :** ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందని, ఎవరు ఆందోళన చెందవద్దని కుంటాల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ అన్నారు. కుంటాల మండలంలోని సూర్యపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేశారు. వారంలోపే బేస్ మెంట్ లెవెల్ డబ్బులు పడతాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజు, amc డైరెక్టర్ సాయికిరణ్, రొద్ద కమలాకర్, కారాబారి బక్కి సుదర్శన్ గ్రామస్తులు నాయకులు తదితరులు ఉన్నారు.

## మా డిమాండ్లను నెరవేర్చే వరకు దీక్ష విరమించం



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండు ఏరియాలోని అంబేద్కర్ విగ్రహం ముందర గత 21వ రోజు నుండి సోమవారం 22వ రోజుకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గత నెలలో బౌద్ధ పూర్ణిమ శుభ సందర్భంగా దళితులు బుద్ధ విగ్రహాన్ని అమర్చి అక్కడ శాంతియుతంగా నీలి పంచరంగి జండాలను ఎగురవేసి బుద్ధ ధర్మ పూజ పఠనం చేస్తూ అనంతరం భోజనం చేసే సమయంలో కొందరు మనువాద దుండగులు మహిళలను సైతం లెక్కచేయకుండా రాళ్లూరువి దాడి పాల్పడగా వారిపై ఇప్పటివరకు ఎటువంటి శాఖ పరమైన కేసులు పెట్టలేరని అంతే కాకుండా అక్కడ ఉన్న బుద్ధ విగ్రహాన్ని తీసుకెళ్లడం చాలా బాధాకరమని ప్రపంచ శాంతి దూత మహాకారుని దత్తగ్రత గౌతమ బుద్ధుని విగ్రహం ఎక్కడున్న భారతీయులు కాదు అందరూ పూజిస్తారు కానీ ముధోల్ మండలం రాళ్లబోర్గంలో ఇటువంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరమని ఇప్పటికీ 22 రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగినప్పటికీ ప్రజాప్రతినిధులు అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో మునుముందు రాష్ట్రస్థాయిలో తీవ్రంగా రిలే నిరాహార దీక్షలు ఉంటాయని సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు దేవిదాస్ హసిడే రాజారాం దాసరి రామచందర్ ఆనందరావు బోతి గంగాధర్ లక్ష్మణ్ హటేరావు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి పాఠశాలలు

- అమ్మ మాట అంగన్వాడి బాట నే మా లక్ష్యం
- అంగన్వాడి పాఠశాలలో పిల్లల నమోదు సంఖ్యను పెంచాలి
- రామగుండం అంగన్వాడి సిడిపిఓ అలేఖ్య పటేల్



**చట్టం రామగుండం :** రామగుండం అంగన్వాడి సిడిపిఓ పరిధిలో ఉన్న పాఠశాలల్లో అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడీ టీచర్లు ర్యాలీలు నిర్వహిస్తూ విద్యార్థులను చేర్పించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు అంగన్వాడీలలో పిల్లల సంఖ్య పెంచుతూ గర్భిణీ బాలింతలకు ప్రభుత్వం అందించే పథకాలను అమలుపరిచే కార్యక్రమంలో భాగంగా సోమవారం రామగుండం ప్రాజెక్టులో రామ మందిరం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సిడిపిఓ అలేఖ్య పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మార్కండేయ కాలనీ ఫోర్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహించారు. ఉదయం 10గంటలకు మార్కండేయ కాలంలోని అంగన్వాడీ కేంద్రానికి బాలింతలను గర్భిణీ స్త్రీలను నూతనంగా విద్యాభ్యాసం చేయడానికి వచ్చే చిన్నారులను వాళ్ళ తల్లిదండ్రులతో ఆహ్వానించి పూల పందుల్తో సాంప్రదాయ పద్ధతుల్లో ఈ కార్యక్రమాన్ని అలేఖ్య పటేల్ సూపర్వైజర్ జమున ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా అంగన్వాడి టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ అలేఖ్య పటేల్ మాట్లాడుతూ రామగుండం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సెంటర్లలో పిల్లల నమోదు శాతం పెంచాలని అంగన్వాడీ టీచర్లకు ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులతో సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతగా పనిచేస్తున్నాయని వివరించారు. గర్భిణీలు మరియు బాలింతలు తీసుకోవలసిన హోశాక ఆహారం గురించి మరియు ఫ్రీ స్కూల్ పిల్లల బ్రెయిన్ డెవలప్మెంట్ గురించి వివరించారు. ఇంకా ఈ ప్రాంతంలో పనివాడికి కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేవని అన్ని కేంద్రా లకు ఆయా అంగన్వాడీ టీచర్లు ఆయాలు తమ తమ సెంటర్లలో పిల్లల శాతం పెంచుకోవడం కోసం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని సర్వేలు కూడా చేస్తున్నారని తెలిపారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాస్థానం మరియు అంగన్వాడి ఫ్రీ స్కూల్ పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ అందరూ ప్రత్యేక వాల్ పోస్టర్ ను చేతభూని ప్రైవేటు వద్దు అంగన్వాడీ ముద్దు అంటూ అంగన్వాడి పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించి వారి చిన్నారి భవిష్యత్తుకు పునాదులు వేయండి అంటూ నినాదాలు చేస్తూ పురవీధుల వెంట ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసిడిపిఓ అలేఖ్య పటేల్ తో పాటు సూపర్వైజర్ జమున ఫోర్ సెంటర్ల అంగన్వాడి టీచర్లు ఆయాలు పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం 2025–26



**చట్టం రామగుండం :** స్థానిక లయన్స్ భవనం 3వ ఇన్స్టాలేషన్ వేడుకలో జిల్లా 320 జి రీజియన్ IX జోన్ III లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం 202526 ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్స్టాలేషన్ ఆఫీసర్ లయన్. ఎం. ప్రమోద్ కుమార్ రెడ్డి pmjf జిల్లా జోన్ చైర్పర్సన్ (డి) చైర్ పర్సన్: లయన్ సోమారపు లావణ్య గవర్నర్ చేతుల మీదుగా లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం 202526 అధ్యక్షురాలిగా లయన్ పోగుల వకుళ కార్యదర్శిగా లయన్ ఆడెపు ఉష కోశాధికారిగా లయన్ సిహెచ్. మంజుల నియామకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్. గాలిపెల్లి వెంకట్, జిల్లా క్యాబినెట్ కోశాధికారి (D) లయన్. కె. రాజేందర్, రీజియన్ చైర్పర్సన్ (D) లయన్. G. సునీత, mjf లయన్ కె. మంజుల, లయన్ ఇ.మంజుల, లయన్ వరలక్ష్మి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాసర గోదావరి నది పుష్కర ఘాట్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** గోదావరి దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశించారు. ఆదివారం బాసర గోదావరిలో జరిగిన దుర్ఘటన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించిన తరువాత దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో చర్చించామని భక్తుల రద్దిని దృష్టిలో పెట్టుకొని పుష్కర స్నానాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఇలాంటి సంఘటనలు మరో మారు జరగకుండా చూస్తామని తెలిపారు. పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చూపించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించిటం జరిగింది. గోదావరి నదిలో పడవలు నడిపే వారిని పిలిపించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్పీ స్వయంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది ఘట్ల వద్ద నిరంతరం నిఘా ఉంచండి



**చట్టం, బాసర :** బాసర గోదావరి నదిలో నిన్న జరిగిన సంఘటన దురదృష్టకరమని, ఐదుగురు యువకులు చనిపోయిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన బాసర గోదావరి నది వద్ద నిన్న జరిగిన స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గట్ల వద్ద 24 గంటలు గజ ఈతగాళ్ళు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పడవ నిర్వాహకుల వద్ద లైఫ్ టైం జాకెట్ కిట్లు ఉంటేనే అనుమతి ఇవ్వాలన్నారు. జాకెట్ కిట్లు ఉంటే యువకులు ప్రాణాలతో బతికే వారన్నారు. ఇకనైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వీరి వెంట భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పోలీసు అధికార యంత్రాంగం రెవెన్యూ ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎస్సారెస్పీ కాలువ పూడ్చివేతపై డీఈ కవిత విచారణ



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఎస్సారెస్పీ ఉప కాలువ పూడ్చివేతపై సోమవారం డీఈ కవిత విచారణ చేపట్టారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని తాడికల్ గ్రామానికి చెందిన ఆడెపు నర్సయ్య, అనే రైతు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డీఈ కవిత క్షేత్రస్థాయిలో పూడ్చివేసిన కాలువను పరిశీలించారు. ఉప కాలువ మధ్యలో కొంతమంది రైతులు మట్టిని పూడ్చివేయడం వల్ల చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని ఆమె గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, కాలువలో పూడ్చిన మట్టిని వెంటనే తొలగించాలని డీఈ కవిత రైతులకు సూచించారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి...



**చట్టం కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 13 లక్షల 60 వేల 500 రూపాయల విలువ గల 34 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా నేతకు బీజేపీ ప్రముఖుల పరామర్శ



**చట్టం నిజామాబాద్ :** ఇటీవలి జరిగిన ప్రమాదంలో కాలు విరిగిన కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కౌడపు భరత్ భూషణ్ ను పరామర్శించడానికి భారతీయ జనతా పార్టీ ప్రముఖులు స్వయంగా ఆయన వద్దకు వెళ్లారు. నిజామాబాద్ బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డి మరియు రాష్ట్ర రైతు నాయకులు నూతల శ్రీనివాస్ ఈరోజు భరత్ భూషణ్ ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ కౌన్సిలర్ వేణు, బొట్టు వెంకటేష్, రంజిత్, భీమన్న, గణేష్, సంతోష్ వంటి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భరత్ భూషణ్ త్వరగా కోలుకొని తిరిగి పూర్తి ఆరోగ్యంతో ప్రజలకు సేవ చేయాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ పరామర్శ కేవలం ఒక ఆరోగ్య వివరాల సేకరణ కాకుండా, పార్టీ శ్రేణుల్లో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని, కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా నిలబడే స్ఫూర్తిని చాటిచెప్పింది. ఇది పార్టీ నాయకుల మధ్య బలమైన బంధానికి, ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## స్థానికంపై ముందుకు!

**చట్టం, నల్లగొండ:** స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో రాజకీయవర్గాల్లో ఒక్కసారిగా సందడి మొదలైంది. బీసీ రిజర్వేషన్ల విషయాన్ని ప్రభు త్వం తేల్చితే షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం ఏ సమయంలోనైనా షెడ్యూల్ విడుదలచేసే అవకాశం ఉండటంతో అధికారులు సైతం సిద్ధంగా ఉన్నారు. గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు పాలకవర్గాల గడు వు ముగిశాక సకాలంలో ఎన్నికలు నిర్వహించలేకపోవడంతో ప్రస్తుతం అవన్నీ ప్రత్యేకాధికారు ల పాలనలో కొనసాగుతున్నాయి. పాలకవర్గా లు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు, వాటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం జతచేయాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో పల్లెలు, పట్టణాల్లో ఎక్కడి పనులక్కడే నిలిచిపోవడంతోపాటు పాలన గాడితప్పింది. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని తక్షణం అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంఘాలు, ప్రతిపక్ష బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. దీంతో ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. వార్డు మొదలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వరకు ఏ స్థానం, ఏ కేటగిరీకి కేటాయిస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం అధికారిక రిజర్వేషన్లు 50శాతానికి మించి ఉండడానికి ఆస్కారం లేకపోవడంతో, తాజా కులగణన నివేదిక ప్రకారం రిజర్వేషన్ల అమలులో భాగంగా బీసీలకు తమ పార్టీ నుంచి 42శాతం సీట్లు కేటాయిస్తామని, జనరల్ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యం పెంచుతామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## సత్తా చాటాలి



**చట్టం, యాదాద్రి :** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండగా, ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని సన్నద్ధమవుతున్నాయి. ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండటంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై ఏఐసీసీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు సాధించేందుకు కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. ఏఐసీసీ పెద్దలు, మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్యేలు, పార్టీలోని సీనియర్ నేతలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తున్నారు. పార్టీపరంగా ఎక్కడా నేతల మధ్య సమన్వయంలోపం లేకుం డా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధిష్ఠానం ఇప్పటికే టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించి, జిల్లాల్లోని సీనియర్ నేతల కు అందులో అవకాశం కల్పించింది. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం చేపడుతు న్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లేందుకు రాష్ట్ర, జిల్లా, మండల నేతలంతా కృషి చేయాలని సూచించింది. అందుకు వీలైనంతా త్వరగా మండల కమిటీల ఏర్పాటు పూర్తిచేయాలని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ నాయకులకు సూచించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో మండల, జిల్లా కమిటీలే కీలక పాత్ర పోషిస్తాయ ని, నెలాఖరు నాటికి మండల అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. మండల అధ్యక్షుల పదవులకు ఈనెల 17వరకు నేతల పేర్లు సేకరించి, ప్రతి మండలం నుంచి ఐదుగురితో కూడిన జాబితా అందజేయాలని డీసీసీ అధ్యక్షులను కోరారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్ జూమ్ మీటింగ్ సైతం నిర్వహించారు. అన్ని నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిపై చర్చించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారీగా పెండింగ్‌లో ఉన్న మండల నేతల జాబితాలు అందజేయాలని డీసీసీ అధ్యక్షులకు సూచించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు మంగళవారం ఉమ్మడి జిల్లా నుంచి మండల అధ్యక్షుల ఎన్నికకు ప్రతిపాదిత జాబితాలు పంపేందుకు నాయకులు కసరత్తు పూర్తిచేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేలతో చర్చించి, అర్హులైన వారి జాబితాలు సిద్ధం చేశారు.

**కష్టపడేవారికే అవకాశం...**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సారి ఎవరికి పడితే వారికి సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధం గా లేదని, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యం ఇస్తామని ఏఐసీసీ స్పష్టం చేసింది. పార్టీని నమ్ముకుని, స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నవారికే సర్పంచ్, వార్డు సభ్యులు, ఎం పీటీసీ, జడ్పీటీసీ, మునిసిపల్ కౌన్సిలర్లుగా అవకాశం కల్పిస్తామని ప్రకటించింది. మరోవైపు ఏఐసీసీ పెద్దలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించాలని సూచించారు. పార్టీ నిర్ణయం మేరకు అన్ని వర్గాలకు, పార్టీలోని విధేయులకు ప్రాధాన్యం కల్పించనున్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న వారి వివరాలు ఏఐసీసీ పరిశీలిస్తుందని, జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించిన నేతల వివరాలు సేకరించి, వారికి భవిష్యత్‌లో ఎలాంటి గుర్తింపు ఇవ్వాలనేది కూడా పరిశీలించనున్నట్టు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ ప్రకటించారు. పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## శివకేశవులకు విశేష పూజలు



**చట్టం, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామిఅమ్మవారికి వైష్ణవ పాంచరాత్రాగమ రీతిలో, పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి శివాలయంలో స్ఫటిక మూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామిఅమ్మవారిని మేల్కొ లిపిన అర్చకులు మూలమూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచా మృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించిన పూజారులు విశ్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమ శాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖమండపంలో స్ఫటిక మూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల ఉత్సమూర్తులకు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. ఖజానాకు వివిధ విభాగాల ద్వారా ఆలయ రూ.42,62,938 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. కాగా, ఈ నెల 27న ఈప్రోక్యూర్‌మెంట్ సీల్డ్ టెండర్ నిర్వహించనున్నట్లు ఈవో వెంకట్రావు సోమవారం ప్రకటించారు. లీజెస్ విభాగంలో 22, ఒకటి మినీవాల్యూ విభాగం, సివిల్ విభాగం ఆరు టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**వైభవంగా మట్టపల్లి లక్ష్మీనరసింహుడి కల్యాణం**

**మఠంపల్లి:** మట్టపల్లి లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహుడి నిత్య కల్యాణాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. భక్తవత్సలుడికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆర్జిత కైంకర్యాలు జరిగాయి. ఉదయం హోమాధికాలు నిర్వహించారు. తదుపరి కల్యాణ మూర్తులను పరిణయోత్సవ వేదికపైకి వేంచేయించి పుణ్యాహవాచనం గావించారు. పాదప్రక్షాళనం మధుపర్క పూజలు యాధావిధిగా చేపట్టారు. మాంగళ్యధారణ, యజ్ఞోపవీత ధారణల అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం జరిగింది. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముందు నుయ్యి.. వెనుక గొయ్యి

**చట్టం, మేళ్లచెర్వు:** వాహనం అతివేగంగా వెళుతూ ముందు ఉన్న గొయ్యిని దాటే సన్నివేశం సినిమాల్లో చూస్తుంటాం.. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం కందిబండ గ్రామశివారులో అదే తరహా సంఘటన జరిగింది. ఈఘటనలో లారీడ్రైవర్ క్షేమంగా బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కందిబండ గ్రామ శివారులో వంతెన నిర్మాణంలో ఉన్నందున వాహనాల రాకపోకలకు తాత్కాలికంగా ఓ డైవర్షన రోడ్డును ఏర్పాటు చేశారు. వంతెన నిర్మాణంలో భాగంగా వరద కాల్వ కోసం 10అడుగుల వెడల్పు, 50 అడుగుల లోతులో తవ్వారు. మేళ్లచెర్వు నుంచి సిమెంట్ లోడుతో ఓ లారీ కోదాడ వైపు వెళుతోంది. వంతెన పక్కన డైవర్షన రోడ్డును గమనించని డ్రైవర్ వాహనాన్ని వేగంగా నడుపుతూ వరద కాల్వ కోసం తవ్విన 10అడుగుల వెడల్పున ఉన్న గోతిని దాటి ముందుకు వెళ్లి వరద కాల్వకు, వంతెన నిర్మాణానికి మధ్యలో నిలిచింది. ఈ ఘటనలో వాహనం ముందు చక్రాలతో పాటు డీజిల్ ట్యాంక్, కమాన కట్టలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇంత ప్రమాదం జరిగినా లారీ డ్రైవర్ క్షేమంగా బయటపడ్డాడు. ముందు నుయ్యి.. వెనుక గొయ్యిని తలపించేలా లారీ నిలిచిన తీరు చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



## నిరుపేదలకు దుస్తుల పంపిణీ



**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ కు చెందిన పడిగేల రసజ్ఞ పుట్టిన రోజు సందర్భంగా 2000 రూపాయలు ఆర్థిక సహాయంతో లోకేశ్వరం మండలం నగర్ తాండ గ్రామానికి చెందిన జాదవ్ స్వామి పుట్టినరోజు సందర్భంగా 500 రూపాయల ఆర్థిక సాయం సోమవారం పదిమంది నిరుపేదలకు సిర్గాపూర్ ,ప్రాంతంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు దుస్తుల దానం చేయడం చేశారు ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ... పుట్టినరోజు, పెండ్లి రోజుల సందర్భంగా వృధా ఖర్చు చేయకుండా పేదవారికి ఏదో రకంగా సహాయం అందించినచో ఎంతో పుణ్యం వస్తుంది అని ఆయన కోరారు.

## ఉచిత కంటి శస్త్ర శిక్ష పరీక్షల నిర్వహణ



**చట్టం నారాయణరావుపేట్ :** సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలంలో శంకర్ నేత్రాలయం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షల నిర్వహణ కొరకై రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఎవరికైతే శస్త్ర శిక్ష అవసరము ఉన్న వారికి ఉచితంగా వాహనాలలో శస్త్ర శిక్షకు పంపించడం జరుగుతుంది. అవసరం లేనివారిని కంటి పరీక్ష నిర్వహించి ఇంటికి పంపించడం జరుగుతుంది అని నారాయణరావుపేట పిఎస్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పాండురంగ చారి పేర్కొన్నారు.

## ప్రజల వద్దకే పోలీస్... రోల్ కాల్ నిర్వహించిన నవీపేట్ ఎస్ఐ



**చట్టం నవీపేట్ :** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య ఆదేశాల మేరకు నవీపేట్ మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో పోలీస్ డ్యూటీ లో భాగమైన రోల్ కాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా నవీపేట ఎస్సై వినయ్ ప్రజలతో మాట్లాడు తు ఊరిలో ఫూట్ పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాల్సిందిగా కోరారు. అలాగే సిపి సాయి చైతన్యఆదేశాల మేరకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను కూడా పటిష్టం చేయడానికి ప్రతి ఒక్క గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్ ని అపాయింట్ చేయడం జరిగింది అని అన్నారు. ఎవరు కూడా ఏదైనా ఆపదలో ఉంటే పోలీస్ స్టేషన్ కి రావడానికి భయపడకుండా ఉండాలని ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు అని అన్నారు. ప్రజలకి ఇప్పటినుండి ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం డైలీ రెండు గ్రామాలు పోలీసులు విజిట్ చేయడం జరుగుతుందిఅని పేర్కొన్నారు.

## పండరిపురం భక్తుల పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్




**చట్టం, తానూరు :** వార్కరి సాంప్రదాయ పద్ధతిలో పండరీపురం విఠల్ రుక్మయ్ దేవస్థానంన్ని పాదయాత్రగ బయలుదేరిన సోమవారం భజన మిత్రుల తో కలిసి వారితో భజన కార్యక్రమంలో పాల్గొని పాద యాత్ర చేసిన బోస్లే నారాయణ్ రావు పటేల్ మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మర్యాద పూర్వకంగా కలిసి వారిని పాదయాత్ర లో పాల్గొన్నడం జరిగినది.ఈ సందర్భంగ పాల్గొన్న పార్టీ నాయకులు మాజి సొసైటీ చైర్మన్ శ్యామ్ రావు పటేల్ మాజి యంపిపి చంద్ర కాంత్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్రే గారు తదితరులు పాల్గొనడం జరిగింది మూధోల్ నియోజకవర్గానికి ప్రజలు సుఖ శాంతులతో ఉండలని కోరుతూ ముఖ్యంగా ఆరంగాలు కష్టపడే రైతులు రబీ సీజన్లో వేసిన పంటలు పండి పంటలకు సమృద్ధిగా వర్షాలు పడి రైతుకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా భగవంతుని ప్రార్థించడం జరిగింది. అని పేర్కొన్నారు.

## సరస్వతీ శిశుమందిరాల్లో విలువలతో కూడిన విద్య



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిరం విద్యాలయ పునః ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సోమవారం ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భావిభారత పౌరులకు చదువులతల్లి ఒడిలోనే విద్యతో పాటు సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీ సరస్వతీ శిశుమందిరాలు. కేవలం చదువుకే పరిమితం కాకుండా ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయి. మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు బోధిస్తున్నా.. తమ విద్యార్థులకోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ.. ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో ఈ కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో తమదైన ముద్రను వేస్తున్నాయి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు విద్యాబోధకులు, విద్యార్థులు గ్రామస్తులు విడిసి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.





# ధనుష్‌కు పవన్ ఆ ఛాన్స్ ఇస్తాడా?

కింగ్ నాగార్జున ప్రధాన పాత్రలో ధనుష్ హీరోగా నటించిన మూవీ 'కుబేర'. నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన ఈ మూవీని సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. ధనుష్ బిచ్చగాడిగా, నాగార్జున కోటీశ్వరుడిగా నటించిన ఈ సినిమా భారీ స్థాయిలో ఈ నెల 20న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ ప్రారంభించిన టీమ్ ఆదివారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించింది. ఈ సందర్భంగా యాంకర్ సుమ టీమ్ మెంబర్స్‌తో స్పెషల్ చిట్ చాట్ నిర్వహించింది. ఈ సందర్భంగా హీరో ధనుష్ చెప్పిన సమాధానం ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అవకాశం వస్తే తెలుగులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో డైరెక్టర్‌గా సినిమా చేయాలనుకుంటున్నానని ధనుష్ తన మనసులో మాట బయటపెట్టారు. అయితే ఇది ఇప్పుడు ఇండస్ట్రీలోనూ, అభిమానుల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. జనసేన పార్టీని స్థాపించి పవన్ రాజకీయాల్లోకి ప్రవేశించిన పవన్ ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు. సినిమా షూటింగ్‌లకు ఆయన వద్ద టైమ్ లేదు. గతంలో అంగీకరించిన సినిమాలకే ఆయన టైమ్ కేటాయించలేకపోయారు. కొన్ని నెలలుగా పవన్ బిజీగా ఉన్న కారణంగా 'హరి హర వీరమల్లు', 'ఓజీ,' 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాల షూటింగ్‌లు నిరవధికంగా వాయిదాపడుతూ రావడం తెలిసిందే. ఇటీవలే కొంత సమయం కేటాయించిన పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు'ని పూర్తి చేశారు. ఇక సుజీత్ 'ఓటీ'ని కూడా పట్టాలెక్కించి తన పోర్షన్ కంప్లీట్ చేసి యూనిట్‌కు బిగ్ రిలీఫ్ ఇచ్చారు. ఇప్పుడు హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్‌లోకి అడుగుపెట్టారు. దీని షూటింగ్ ఇటీవలే మళ్లీ మొదలైంది. పవన్ కోసం ఇన్నాళ్లు క్రిష్, సుజీత్, హరీష్ శంకర్ వేయిట్ చేశారు. ఇలా ఎదురు చూడలేక క్రిష్ మరో సినిమాకు వెళ్లిపోయాడు కూడా. వీళ్లతో పాటు గత కొంత కాలంగా పవన్ కోసం స్టైలిష్‌డైరెక్టర్ సురేందర్ రెడ్డి కూడా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నాడు. పవన్‌తో సినిమా చేయాలంటే వీళ్లలా ఎదురు చూడాల్సిన పరిస్థితి. మరి ధనుష్‌కు ఆ పేషెన్సీ ఉందా?..ఉన్నా కానీ నటుడిగా బిజీగా ఉండే ధనుష్..నటనని పక్కన పెట్టి పవన్ కోసం నెలల తరబడి వేయిట్ చేయగలడా? అలా చేసినా ధనుష్‌కు ఇప్పుడున్న పరిస్థితుల్లో పవన్ ఛాన్స్ ఇస్తాడా? అనే ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

## మోనాలిసా ఎన్ని కోట్లు సంపాదించిందంటే?

నిన్న మొన్నటి వరకూ ఎవరైనా ఊహించారా? బజార్ లో జాతరల్లో పూసలమ్ముకునే అమ్మాయి ఓవర్ నైట్ స్టార్ అవుతుందని? మనం ప్రతి విలేజ్ జాతరలో చాలా మంది పూసలమ్మే అమ్మాయిలను చూసి ఉంటాం. కానీ వారెవరికీ పట్టని యోగం ప్రయాగ్ రాజ్ కుంభమేళా లో కనిపించిన పూసలమ్మే అమ్మాయికి దక్కింది. అదృష్టం అంటే ఇదేనేమో! మహర్జాతకురాలు అంటే ఈమెనే.. సందేహం అక్కర్లేదు. వైరల్ సెన్సేషన్ మోనాలిసా ప్రేమలో ప్రపంచం నిండా మునిగిపోయింది. ఆమె అందాన్ని ఆరాధించని యువకుడు లేడు. అందమైన ఆ కళ్లు, చిరునవ్వు, తీరుగ్గా తీర్చిదిద్దిన మోము చూసి పడిపోయారు. ఇప్పుడు అదే అందం అభినయం మోనాలిసాకు ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. అయితే అందరూ భావించినట్టు కోట్లు, బిలియన్లు కూడబెట్టడం లేదు కానీ, తన స్థాయిలో లక్షల్లో సంపాదించుకుంటోందని సమాచారం. మహాకుంభమేళాలో పూసల దండలు అమ్మిన మోనాలిసా వీడియోలు అకస్మాత్తుగా వైరల్ కావడంతో రాత్రికి రాత్రే సంచలనంగా మారింది. ఆమె తన వ్యక్తిత్వం, అందమైన చిరునవ్వు ఆకర్షణీయమైన కళ్ళతో అందరి దృష్టిని ఆకర్షించింది. మోస్ట్ అవైటెడ్ సాంగ్ .. మోనాలిసా నటించినది ఇటీవలే యూట్యూబ్ లో విడుదలై రికార్డుల మోత మోగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆమె అభిమానులు ఈ వీడియోని తరచి తరచి చూస్తున్నారు. పూసలమ్మాయి కొత్త అవతారంలో ఎలా ఉందో చూడటానికి ఆసక్తిగా ఎదురు చూసిన వారికి ఇది ట్రీట్ గా మారింది.



# ప్రభాస్‌తో సినిమా.. మారుతి నో చెబుదామనుకుని!



ప్రభాస్.. పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్. ఇండియాలో అతనే నంబర్ వన్ హీరో అంటే అతిశయోక్తి కాదు. అలాంటి హీరోతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు చేసుకునే మారుతి కాంబినేషన్ అనేసరికి అభిమానులు తట్టుకోలేకపోయారు. అందులోనూ మారుతి చివరి చిత్రాలు పక్కా కమర్షియల్, మంచి రోజులు వచ్చాయి డిజాస్టర్లు కావడంతో అభిమానుల్లో మరింత నెగెటివిటీ నెలకొంది. ఈ కాంబినేషన్లో సినిమా వద్దు అంటూ సోషల్ మీడియాలో పెద్ద గొడవ చేయడం గుర్తుండే ఉంటుంది. దీని గురించి 'రాజా సాబ్' టీజర్ లాంచ్ ఈవెంట్లో దర్శకుడు మారుతి స్పందించడం విశేషం. తనతో సినిమా వద్దని ప్రభాస్‌కు చాలామంది చెప్పారని.. అభిమానులు చేసిన గొడవ గురించి కూడా తనకు గుర్తు ఉందని అతనన్నాడు. ఒక సమయంలో తనకు కూడా ఈ సినిమా చేయాలా వద్దా అని అనుమానం కలిగి.. ప్రభాస్‌తో సినిమా వద్దులే అనుకున్నట్లు మారుతి చెప్పడం విశేషం. నిజానికి ముందు ప్రభాస్, మారుతి కాంబినేషన్లో చేయాలనుకున్నది నిర్మాత డీవీవీ దానయ్య. ఐతే 'పక్కా కమర్షియల్' డిజాస్టర్ కావడంతో ఆయన ఈ సినిమాను వదులుకున్నారు. దానయ్య పేరెత్తకుండా మారుతి ఈ విషయాన్ని టీజర్ లాంచ్ ఈవెంట్లో ప్రస్తావించారు. తమ కాంబినేషన్లో సినిమా చేయాలనుకున్న నిర్మాత ఈ ప్రాజెక్టు వద్దని వెనక్కి తగ్గినపుడు తన ఆలోచన కూడా మారిపోయిందన్నాడు. ఫ్యాన్స్ కూడా తనతో ప్రభాస్ సినిమా వద్దని అంటుండడంతో ఈ ప్రాజెక్టును పక్కన పెట్టేద్దామనుకున్నట్లు మారుతి చెప్పాడు. ఈ మేరకు ప్రభాస్‌కు మెసేజ్ పెట్టేద్దాం అనుకున్నానని.. అదే విషయాన్ని ప్రభాస్ ఫ్రెండయిన 'యువి' వంశీకి కూడా చెప్పానని.. ఐతే అదే రోజు రాత్రి ప్రభాస్ తనకు ఫోన్ చేసి తాను చెప్పిన కథలో ఇది బాగుంది, అది బాగుంది అని మాట్లాడాడని.. ఈయనకు మన మీద ఇంత నమ్మకమేంటి అని తాను ఆశ్చర్యపోయానని మారుతి తెలిపాడు. ప్రభాస్ తనను అంత నమ్ముతున్నపుడు ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనుకున్నాని.. ఏదైనా మనం చేయలేం అని వెనక్కి తగ్గితే చచ్చినట్లే లెక్క అని.. ఇందుకు కాదు కదా మనం హైదరాబాద్ వచ్చింది అనుకుని.. పట్టుదలతో 'రాజా సాబ్' స్క్రిప్టు రాయడం మొదలుపెట్టానని.. దాని ఫలితమే ఇప్పుడు టీజర్లో చూస్తున్న కంటెంట్ అని మారుతి తెలిపాడు. చాలామంది ప్రభాస్‌ను మారుతితో సినిమా వద్దని వారించారని.. కానీ ఆయన మాత్రం మీరెవ్వరూ చూడనిది నేను అతడిలో ఒకటి చూశాను.. నాకు నమ్మకం ఉంది అంటూ బ్లైండ్‌గా ఈ సినిమా చేశాడని.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మారుతి ధీమా వ్యక్తం చేశాడు.



## రాజాసాబ్ పై నెగెటివ్ క్యాంపెయిన్ చేసిన నిర్మాత ఎవరు?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న తొలి కామెడీ, హీరర్ థ్రిల్లర్ 'ది రాజా సాబ్'. మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తుండగా, మాలవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. బోమన్ ఇరానీ, జరీనా వాహబ్, సముద్రఖని ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నయనతార స్పెషల్ సాంగ్‌లో మెరవనుంది. ఇదిలా ఉంటే గత కొన్ని రోజులుగా అభిమానుల్ని ఊరిస్తున్న 'ది రాజా సాబ్' టీజర్‌ని ఫైనల్‌గా సోమవారం విడుదల చేశారు. అంచనాలకు మించి నవ్విస్తూ భయపెట్టిన టీజర్ సినిమాలపై అంచనాలని పెంచేసింది. ఇదిలా ఉంటే టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న 'బేబీ' నిర్మాత ఎస్‌కెఎన్ 'ది రాజా సాబ్' మూవీపై సంచలన వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ పేరు గుర్తు పెట్టుకోండి. బందర్‌లో కృష్ణ కిషోర్ ఇప్పుడు కృష్ణ కాంప్లెక్స్. అక్కడ మారుతి ఫాదర్ అరటిపళ్ల బిజినెస్ చేసేవారు. మారుతి విజన్ ఎంటంటే నేను ఎప్పటికైనా సినిమాల్లోకి వెళ్లాలని దాన్ని ఒక డ్రీమ్‌లా భావించి 23 ఏళ్లు కష్టపడి ఈ రోజు పాన్ ఇండియా స్టార్ పక్కన కటౌట్ పెట్టే స్థాయికి ఎదిగాడంటే అతని కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక మొగుడి మగతనం భార్యకే తెలుస్తుంది. అలాగే ఒక స్నేహితుడి పొటెన్షియాలిటీ క్లోజ్‌గా ఫీలయ్యే బెస్ట్ ఫ్రెండ్‌కే తెలుస్తుంది. ఇరవై ఏళ్లుగా నేను మారుతితో కలిసి ప్రయాణిస్తున్నాను. ఈ రోజుని మీరు రాసిపెట్టుకోండి.



## రష్మిక రౌడీ గురించి పూర్తిగా ఓపెన్ అయినట్టేనా?

తమిళ స్టార్ ధనుష్ హీరోగా రూపొందిన మూవీ 'కుబేర'. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా ఈ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ని నిర్మించారు. కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించిన ఈ మూవీలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న తొలిసారి ధనుష్‌కు జోడీగా నటించింది. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్ని ఈ మూవీని మరో నాలుగు రోజుల్లో అంటే జూన్ 20న భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో టీమ్ ప్రమోషన్స్‌ని స్పీడప్ చేసింది. ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో హీరో ధనుష్, కింగ్ నాగార్జునతో పాటు హీరోయిన్ రష్మిక మందన్న కూడా పాల్గొంది. సినిమా రిలీజ్‌కు టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో రష్మిక కూడా ఈ మూవీ ప్రమోషన్స్‌లో ఫుల్ యాక్టీవ్‌గా పాల్గొంటోంది. ఆదివారం జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సుమ అడిగిన ప్రశ్నకు రష్మిక మందన్న చెప్పిన సమాధానం ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న స్టార్స్‌ని యాంకర్ సుమ రాండమ్‌గా కొన్ని ప్రశ్నలు వేసింది. అలాగే రష్మికని కూడా అడిగింది. నాగార్జున విషయంలో మిమ్మల్ని ఆకర్షించే అంశం ఏంటని అడిగితే 'ఆయన ఛార్మ్' అని తెలిపింది. ఇక ధనుష్ విషయంలో అని ప్రశ్నిస్తే.. ఆయన నుంచి డైరెక్షన్, రైటింగ్, సింగింగ్, మ్యూజిక్ కంపోజింగ్ వంటి క్వాలిటీస్‌ని తీసుకుంటానని చెప్పింది. అల్లు అర్జున్ గురించి ఏం చెబుతారని అడిగితే ఆయ స్వాగ్ అని బదులిచ్చింది. ఫైనల్‌గా ఏది అయితే అడగాలో అదే అడిగింది సుమ.. విజయ్ దేవరకొండలో ఏ విషయాన్ని ఇష్టపడతారని అడిగితే తన నుంచి మొత్తం తీసుకుంటానని, ఎవ్రీథింగ్ అంటూ నవ్వేసింది. రష్మిక మాటలు విన్న ప్రేక్షకుల అరుపులు, కేకలతో ఆడిటోరియం అంతా అరుపులు కేకలతో మారుమోగింది. అంటే రష్మిక మందన్న ఈ ఆన్సర్‌తో పూర్తిగా ఓపెన్ అయినట్టుగా క్లారిటీ వచ్చేసింది. గత కొంత కాలంగా రష్మిక మందన్న, విజయ్ దేవరకొండల మధ్య ఏదో జరుగుతోందని, ఇద్దరు లవ్‌లో ఉన్నారని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.

## 500 రూపాయలతో ముంబైలో దిగిన దిశాపటానీ!



'లోఫర్' తో టాలీవుడ్ కి పరిచయమైన దిశాపటానీ జర్నీ తెలిసిందే. నటిగానూ ఇదే తొలి చిత్రం కావడంతో? చాలా ఆశలతో లాంచ్ అయింది గానీ... అటుపై తెలుగులో ఛాన్సులందుకోలేకపోయింది. కానీ బాలీవుడ్ లో మాత్రం బిజీ అయింది. అందం.. అభినయానికి హిందీ పరిశ్రమ ప్రోత్సహించడంతో అవకాశాలు అందుకుంటుంది. 'కల్కి 2898' లో నూ అమ్మడు నటించిన సంగతి తెలిసిందే. సినిమాలో దిశా పటానీ కీలక పాత్రలో అలరించింది. తమిళ్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ అక్కడా కలిసి రాలేదు. 'కంగువ'లో ఈ భామనే నటించింది. కానీ ఫలితం నిరాశపరిచిన సంగతి తెలిసిందే. తాజాగా దిశా పటానీ ముంబైకి ఎలా ల్యాండ్ అయిందన్న విషయాన్ని రివీల్ చేసింది. 'చేతిలో 500 రూపాయలతో ముంబైలో దిగాను. అలాగే ఆడిషన్లకు వెళ్లేదాన్ని. ఎక్కువగా టీవీ వాణిజ్య ప్రకటనల కోసం వెళ్లాను. ఈ క్రమంలోనే ఓ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. అదే నా మొదటి చిత్రం. కానీ ఆ సినిమా ప్రారంభం కావడానికి ముందే నన్ను తొలగించారు. నా స్థానంలో మరో నటిని తీసుకున్నారు. ఈ విషయంలో నేనేం బాధపడలేదు. కానీ ప్రతీది జరగడానికి ఓ కారణం ఉంటుంది. తిరస్కరణలు నన్ను మరింత రాటు దేలేలా చేసాయి. ఈ దశలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఏ నాడు వెనక్కి తగ్గలేదు. పని చేసుకుంటూ వెళ్లడమే నేర్చుకున్నాను. అదే నాకు గొప్ప కెరీర్ ను అందించింది. ఈ క్రమంలో అవమానాలు.. హేళనలు సహజం. వాటిని పట్టిం చుకుంటే జీవితంలో ముందుకెళ్లలేం ' అని తెలిపింది. దిశా పటానీ కుంగ్ ఫూ యోగా అనే చైనా చిత్రం లోనూ నటించింది. ఇందులో జాకీ చాన్ నటించారు. ఇదే సినిమాతో మరికొంత మంది బాలీవుడ్ భామలు నటించారు.


Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com